RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

తెలంగాణ తల్లి

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :302 శుక్రవారం , ఫిబ్రవరి 27, 2026, పేజీలు -20 వెల :5/-

## గ్రూప్-1,2 ఉద్యోగాలు సాధించారని తల్లిదండ్రులు సంతోషపడ్డారు.

తెలంగాణ పత్రిక ప్రతినిధి

24 గంటలు గడవక ముందే కొందరు కుట్రలు, కుతంత్రాలు చేశారు. కోట్ల రూపాయలు పెట్టి ఉద్యోగాలను కొనుక్కున్నారని తప్పుడు ప్రచారం చేశారు, కోర్టుల్లో కేసులు వేశారు. ఈ ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదు, చేయదు. మెరిట్ మీద గ్రూప్-1,2కు ఎన్నికైన అభ్యర్థుల తరపున న్యాయ పోరాటం చేశాం

- సీఎం రేవంత్ రెడ్డి

# కేటీఆర్,హరీశ్‌రావువి అన్నీ అబద్ధాలే

### కాళేశ్వరం వైఫల్యాల పై మంత్రి పొంగులేటి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పేరుతో అవకతవకలు జరిగాయంటూ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు.లక్ష కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. ప్రాజెక్టుల పై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవ దూరమని, ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి - మిగతా2లో

# భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

### విద్యారంగం పై సమీక్షలో సిఎం రేవంత్ కీలక ఆదేశాలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు - మిగతా2లో

# పెన్షన్ల హామీ గుదిబండ కానుందా



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఆరు గ్యారెంటీలు, పెన్షన్ల పెంపు, తులం బంగారం పై విపక్ష బిఆర్ఎస్ ఎక్కడిక్కడ నిలదీస్తోంది. దీనికితోడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సర్కార్‌ను నిలదీసేందుకు సన్నద్ధం అవుతోంది. బడ్జెట్ - మిగతా2లో

# విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

### ఆ ఇద్దరి సభ్యత్వాల పై ఆలోచన చేయాలని



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. - మిగతా2లో


# ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి - మిగతా2లో

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

### మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు - మిగతా2లో

# చిన్నారి మృతి కారకులను శిక్షించాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. - మిగతా2లో

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### సీబీఎస్ఈ సహా అన్ని స్కూళ్లలో ఇక తెలుగు తప్పనిసరి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో మాతృభాష తెలుగుకు పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ తరాలకు తెలుగు భాషా - మిగతా2లో

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

### వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా - మిగతా2లో

# ఇంటర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్

### పట్టుబడ్డ నలుగురు విద్యార్థులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షల రెండో రోజు గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్‌మీడియట్ బోర్డు సెక్రటరీ తెలిపారు. మొత్తం 4,63,354 మంది విద్యార్థులకు గాను 4,52,980 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని వివరించారు. 10,374 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. వరంగల్‌లో 3, రంగారెడ్డి జిల్లాలో ఒకరు మాల్ ప్రాక్టీసుకు పాల్పడుతూ అధికారులకు పట్టుబడ్డారని పేర్కొన్నారు. వనపర్తి, వికారాబాద్,భద్రాద్రి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, సిద్ధిపేట, మెదక్, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి పరీక్షా కేంద్రాల పర్యవేక్షణకు పరిశీలకులను నియమించినట్లు తెలిపారు.

# పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ వేల కోట్లతో పార్కులా



తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ ప్రభుత్వం బడుగు జీవుల ఉసురు పోసుకుంటోందని ఆయన మండిపడ్డారు. - మిగతా2లో

# గిరిజన కళ పై ఐదు రోజుల శిక్షణ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ సూచనల మేరకు గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా వినూత్నంగా 20 మంది క్రాఫ్ట్ టీచర్స్ మరియు 10 మంది గిరిజన ఆర్టిజన్స్ మొత్తం 30 - మిగతా12లో

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

-మొదటిపేజీ తరువాయి

ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు), తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అజర్గంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్ల సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. ఇక భారతీయ నేతల్లో కూడా ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని నెం.1గానే ఉన్నారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు 16.1 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉన్న ఫాలోవర్ల సంఖ్య 12.6 మిలియన్లు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రధాని ఇన్‌స్టా వేదికగా వివిధ అధికారిక కార్యక్రమాలు, అంతర్జాతీయ పర్యటనలు, రాజకీయ కార్యక్రమాల కు సంబంధించిన ఫొటోలు వివరాలను పంచుకుంటూ ఉంటారు. తన మనసులోని భావాలను కూడా ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంటారు.

## విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటెర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## కేటీఆర్, హరీశ్‌రావువి అన్నీ అబద్ధాలే

-మొదటిపేజీ తరువాయి

లక్ష కోట్లు ఖర్చు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. ప్రాజెక్టులపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవ దూరమని, ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి లక్ష్యమని ఆయన ఆక్షేపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రూ. 1.08 లక్షల కోట్ల అంచనాతో నిర్మించి, కేవలం 110 టీఎంసీల నీటిని మాత్రమే అందుబాటులోకి తీసుకురావడం గత పాలకుల అసమర్థతకు నిదర్శన మని పొంగులేటి మండిపడ్డారు. ఎన్నికలకు ముందే బ్యారేజీలు కుంగిపోయాయని అన్నారు. ఆ తప్పిదాల నుంచి తప్పుకోవడానికే ఇప్పుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే బీఆర్ఎస్, బీజేపీల మధ్య 'ఫెవికాల్ బంధం' ఉందన్న విషయం బహిరంగ రహస్యమేనని, అందుకే వారు ఒకరికొకరు సహకరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సలహాలు ఇవ్వాల్సింది పోయి, కేవలం రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం దురదృష్టకరమని పొంగులేటి అన్నారు. తెలంగాణ హక్కుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పోరాడుతుందని, గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది రైతులకు మేలు చేకూర్చడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన వెల్లడించారు.

## చిన్నారి మృతి కారకులను శిక్షించాలి

-మొదటిపేజీ తరువాయి

గురువారం నాగర్ కర్నూల్ కేంద్రంలో కుమ్మెర బాధితుల పక్షాన చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులలో దోషులపై చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తామని , అవసర మైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అభం శుభం తెలియని చిన్నారి మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, దాడులు, దౌర్జన్యాలు, ఆలయాల్లో ప్రవేశంపై ఆంక్షలు కొనసాగడం బాధాకరమని అన్నారు.దేవుడిని దర్శించుకునే అర్హత బలహీన వర్గాలకు లేదా? అని ప్రశ్నించారు. కుమ్మెర దోషుల ను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

## పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ వేల కోట్లతో పార్కులా

-మొదటిపేజీ తరువాయి

ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని, మధుపార్క్ వంటి అపార్ట్‌మెంట్లలో నివసించే వారి ఆవేదన ప్రభుత్వానికి వినిపించడం లేదా అని నిలదీశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వకపోగా, ఉన్న నీడను లాక్కోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు నిధులు లేవని చెబుతున్న సర్కారు... వేల కోట్లు వెచ్చించి గాంధీ పార్కు నిర్మించాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. "బడా బాబులు వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చూస్తూ ఊరుకుంటున్న పాలకులు, సామాన్యుడిపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ వద్ద 120 ఎకరాల భూమి అన్యాక్రాంతమైనా పట్టించుకునే నాథుడే లేడు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ గాంధీ పార్కు కట్టాలనుకుంటే, కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన భూముల్లో నిర్మించుకోవాలి కానీ, పేదల ఇళ్లను పడగొట్టి కాదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఈ పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని, ఇక్కడి 'దుర్మార్గాలను' తక్షణమే అరికట్టాలని ఈటల డిమాండ్ చేశారు. పేదల పొట్టకొట్టి చేస్తున్న ఈ అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ఇదే తీరు కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణమే ప్రత్యామ్నాయం చూపాలని, లేనిపక్షంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రిక్రల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## పెన్షన్ల హామీ గుదిబండ కానుందా

-మొదటిపేజీ తరువాయి

బడ్జెట్ లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం ఈ మొత్తాలకు మరింత వెచ్చించాలంటే జంకుతోంది. ఇప్పటికే వేలకోట్లు అప్పులకు గాను వడ్డీలు చెల్లిస్తోంది. 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బ్జడెట్‌లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి. తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బ్జడెట్‌లో కేటాయింపులు చేయన్నుట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల పింఛను పొందేవారు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. చేయూత ఫించన్లను ఇలా విడతల వారీగా పెంచుతూ ఎన్నికల నాటికి రూ.4 వేలకు తీసుకెళ్లాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారుల స్థాయిలో మాత్రం చర్చలు మొదలుకాలేదు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్నాకే తమకు సమాచారం చేరుతుందని ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పథకం కింద ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. పింఛను మొత్తాన్ని విడతల వారీగా పెంచాలన్న అభిప్రాయంతో ఉంది. ప్రస్తుతం చేయూత పథకం ద్వారా వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ రోగులు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2016 చొప్పున, దివ్యాంగులకు రూ.4016 చొప్పున పింఛను ఇస్తోంది. కానీ, ఎన్నికల సమయంలో చేయూత పింఛన్‌ను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి హామీలను అమలులోకి తెచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు.. ఇప్పుడు పింఛన్ల పెంపుపై దృష్టి సారించింది. అయితే ఈ హామీని కొంతకాలం ఆగాక నెరవేర్చడమా? లేదంటే ఇప్పటి నుంచే విడతల వారీగా పింఛను పెంచుతూ వెళ్లడమా? అని ఉన్నత స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. విడతలవారీగా పెంచితే.. తొలి విడతలో రూ.500 పెంచాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

-మొదటిపేజీ తరువాయి

ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూబాబాద్, మెదక్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది.పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంతరావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. విజయేంద్ర - మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుంచి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా నియామకం అయ్యారు. అద్వైత్ కుమార్ సింగ్ - మహబూబాబాద్ నుంచి ఢిల్లీ తెలంగాణ భవన్ సమన్వయ శాఖకు బదిలీ అయ్యారు. సిక్తా పట్నాయక్ - నారాయణపేట్ నుంచి ఆర్థిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సందీప్ కుమార్ ఝా - జనగాం కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ముష్రఫ్ అలీ ఫారూఖీ - టీఎస్‌జీపీడీసీఎల్ సీఎండీగా నియామకం అయ్యారు. జితేష్ వి.పాటిల్ - టీఎస్‌జీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. స్నేహ శబరీష్ - మహబూబాబాద్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. గరిమా అగర్వాల్- రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియామకం జరిగింది. ప్రతిమ సింగ్ - మెదక్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అనికేత్ - భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ,చాహత్ బజ్పాయి - హనుమకొండ కలెక్టర్‌గా,ఖుష్బూ గుప్తా - మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా , పమేలా సత్పతి - లేబర్ కమిషనర్‌గా, అనురాగ్ జయంతి - యాదాద్రి కలెక్టర్‌గా ,ప్రదీప్ జైన్ - నారాయణపేట్ కలెక్టర్‌గా నియామకం జరిగింది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

భవిష్యత్ తరాలకు తెలుగు భాషా సౌరభాన్ని అందించడమే లక్ష్యంగా, వచ్చే 2026-27 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తెలుగును కచ్చితంగా ఒక సబ్జెక్టుగా బోధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేవలం స్టేట్ బోర్డు పాఠశాలలకే పరిమితం కాకుండా, సీబీఎస్ఈ , ఐసీఎస్ఈ , ఐబీ వంటి అంతర్జాతీయ ప్రమాణాలతో నడిచే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోనూ మాతృభాషను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం అనేక కార్పొరేట్ పాఠశాలల్లో మార్కుల వేటలో పడి తెలుగును విస్మరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కేవలం స్కోరింగ్ కోసమే అరబిక్, సంస్కృతం వంటి భాషలకు ప్రాధాన్యతనిస్తూ, తెలుగును అటకెక్కిస్తున్న తీరుపై ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు కనీసం తెలుగులో చిన్న వాక్యాన్ని కూడా సరిగ్గా చదవలేకపోవడం భాషా సంక్షోభానికి దారితీస్తోందని గుర్తించిన సర్కారు, తెలుగు తప్పనిసరి అమలు చట్టం-2018ని కఠినంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. గతంలో కోవిడ్ కారణంగా 9, 10 తరగతులకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తూ, 2025-26లో 9వ తరగతికి, 2026-27 నాటికి 10వ తరగతికి ఈ నిబంధనను వర్తింపజేయనుంది. అయితే, విద్యార్థులపై పనిభారం పడకుండా ప్రభుత్వం ఒక వినూత్న మార్పును ప్రవేశపెట్టింది. ఇతర బోర్డుల విద్యార్థుల కోసం కఠినమైన 'సింగిడి' పుస్తకాలకు బదులుగా, అత్యంత సరళంగా ఉండే 'వెన్నెల' పాఠ్యపుస్తకాలను రూపొందించింది. కేవలం ఇతర రాష్ట్రాల నుండి వచ్చి 8వ తరగతి ఆపై తరగతుల్లో చేరే విద్యార్థులకు మాత్రమే ఈ నిబంధన నుండి మినహాయింపు ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై భారీ జరిమానాలు విధిస్తామని, చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రతి పాఠశాల తగినంత మంది తెలుగు ఉపాధ్యాయులను నియమించుకోవాలని, ఎస్‌సీఈఆర్‌టీ నిర్దేశించిన పుస్తకాలనే బోధించాలని స్పష్టం చేయడంతో, రాష్ట్రవ్యాప్తంగా తెలుగు భాషకు కొత్త ఊపిరి పోసినట్లయింది.

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరపున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు ఆన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పూ జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్ళెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం.

# పసిపాప మృతికి కుల హింస కారణం..

**- నిందితులను వెంటనే అరెస్టు చేయాలి**
**- అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి**
**- ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి కఠిన శిక్ష విధించాలి**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న దారుణ ఘటన కలకలం రేపుతోంది. కులవివక్షతో రెచ్చిపోయిన పెత్తందారుల దాడిలో రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఈ ఘటనపై ఖండిస్తూ తొర్రూరులో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి బస్టాండ్ సమీపంలోని హరిపిరాలకు వెళ్లే రహదారి వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ తెలంగాణ రజక వృత్తిదారుల రజక యూత్ అధ్యక్షుడు చింతల రాజు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ ఈ నెల 18న మల్లన్న స్వామి జాతరకు వెళ్లిన కీర్తి కుటుంబంపై అదే గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపించారు. దాడిలో రెండు నెలల శిశువు మృతిచెందగా, గణేష్ తీవ్రంగా గాయపడ్డారని, మహిళలపై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనలో శ్రీనివాస్ రెడ్డి, తుక్కరం రెడ్డి, సర్పంచ్ సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కన్నెరెడ్డి, నరేష్ తదితరులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటివరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడం అనుమా




నాలకు తావిస్తోందని, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకుని నిందితులపై హత్యా కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి త్వరితగతిన విచారణ పూర్తి చేసి కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కార్యదర్శి పొడగంటి శేఖర్ మడిపెద్ది సమ్మక్క, వడ్డేపల్లి రామక్క, చింతల ఉమా, మడిపెద్ది రేణుక, మడిపెద్ది మల్లేష్, పైండ్ల రాజేష్, గొల్లపల్లి వెంకటేష్, చింతల ఉపేందర్, పోరండ్ల సురేష్, పైండ్ల సంపత్, ఓరుగంటి ప్రవీణ్, లొంక రాజ్‌కుమార్, సట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ వెంచర్లు

**- 1/70 చట్టానికి విరుద్ధంగా వెంచర్ లేఅవుట్‌లు.**
**- చర్యలు కోరుతూ ఆందోళనలు.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26

గిరిజన ప్రాంతాల్లో అమలులో ఉన్న 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ కొందరు రియల్ ఎస్టేట్ దళారులు వెంచర్లు, లేఅవుట్‌లు ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గిరిజన భూములను అక్రమంగా కొనుగోలు చేసి ప్లాట్లుగా విభజిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1/70 చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల భూములను గిరిజనేతరులకు విక్రయించడం నిషేధం. అయినప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చట్టాన్ని పట్టించుకోకుండా లేఅవుట్‌లు అభివృద్ధి చేస్తున్నారు. తెలంగాణ పత్రిక ప్రతినిధి చుంచుపల్లి మండల తాసిల్దారును వివరణ కోరగా భూమి కన్వర్షన్ ఇచ్చింది వాస్తవమే కానీ ప్లాట్లు చేసి అమ్మటానికి కాదని ఆ విధంగా చేస్తే చట్టరీత్య చర్య తీసుకుంటామని అన్నారు. చుంచుపల్లి గ్రామపంచాయతీ అధికారులను వివరణ కూడా డి టి పి లేఅవుట్ నేను ఏమి పర్మిషన్ ఇవ్వలేదని మా దృష్టికి వచ్చిందని నోటీసులు ఇద్దామంటే వాళ్ళు ఎవరో తెలియకుండా ఉన్నారని మా అనుమతి లేకుండా వెంచర్ చేశారని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ వెంచర్లపై దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన




సంఘాలు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. చట్ట పరిరక్షణలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పరిధిలోని చెంచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బైపాస్ లో సుమారుగా 10 ఎకరాలు డిటిపి లేఔట్ వేసినారు. స్థానిక తహసిల్దార్ రెవెన్యూ డిపార్ట్మెంట్ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న తీరు కనబడుతోంది. గిరిజనులకు చెందిన భూములు గిరిజననేతరులు భూమిని వ్యాపారంగా మారుస్తూ గిరిజనేతరులకు అమ్ముతూ కోట్లు గడిస్తున్నారని ఈ డి టి పి సి లేఔట్ ను తొందరగా అరికట్టాలని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరుగకుండా సేఫ్టీ మార్కింగ్స్ ఏర్పాటు

**- రూ 32 లక్షల నిధులు మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక

ఉప్పల్ సర్కిల్‌లో ప్రధాన రహదారుల జంక్షన్లల్లో ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు సేఫ్టీ మార్కింగ్స్‌ను ఏర్పాటు చేయిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు 13 ప్రాంతాల లోని జంక్షన్లల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్టుగా చెప్పారు. వీటి ఏర్పాటుకు రూ.32 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా తెలిపారు

**ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో**

ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రధాన రహదారులలోని జంక్షన్ల వద్ద త్వరలోనే సేఫ్టీ మార్కింగ్స్ ను ఏర్పాటు చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. వీటి ఏర్పాటుతో ఆయా జంక్షన్లల్లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉంటాయన్నారు.

**సేఫ్టీ మార్కింగ్స్ ఏర్పాటు చేసే ప్రాంతాలు..**

ఉప్పల్ మాల బస్తీ జంక్షన్, మహాదేవ్ మోటార్స్, సౌత్ స్వరూప్ నగర్ జంక్షన్, వెంకటేశ్వర దేవాలయ జంక్షన్, వీటి కామాన్ జంక్షన్, రామాలయం దేవాలయ



జంక్షన్, టీఎక్స్ హాస్పిటల్ జంక్షన్, మండే మార్కెట్ జంక్షన్, సత్య నగర్ జంక్షన్, ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ పాత రిజిస్ట్రేషన్ కార్యాలయ వీధి, సూర్య నగర్ జంక్షన్, దేవేందర్ నగర్ రోడ్, రేస్ కోర్స్ రోడ్ జంక్షన్ లలో సేఫ్టీ మార్కింగ్స్ ఏర్పాటు చేయనున్నారు ఈ కార్యక్రంలో లింగంపల్లి రామకృష్ణ, పాసికంటి నాగరాజు, సల్ల ప్రభాకర్ రెడ్డి ,ఈగ అంజనేయులు అల్వాల్ భాస్కర్, గొరిగే మహేష్,బాకారం అరుణ్, బుత్కూరి మదన్ గౌడ్, బజార్ నవీన్ గౌడ్, ఢిల్లీ చంద్రశేఖర్ జిత్తు ,నరేష్ కన్నా గౌడ్, రంగులు శేఖర్,వంశీ గౌడ్,శివ,చింటూ పాల్గొన్నారు.

# డెకథ్లాన్ - చెన్నారెడ్డి ఎంక్లేవ్ ప్రధాన రహదారి నిర్మించండి

**- అధికారులను కోరిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**
**- మాజీ కార్పొరేటర్ కౌడె పోచయ్య**
**- పీర్జాదిగూడ 10వ డివిజన్లో అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**
**- త్వరలో పనులు ప్రారంభిస్తామన్న డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ డీ ఈ సాయినాథ్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ 10వ డివిజన్. చెన్నారెడ్డి ఎంక్లేవ్ వరకు గల ప్రధాన రహదారి అధ్వాన్న స్థితిపై పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి మాజీ కార్పొరేటర్ కవిడె పోచయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం వారు మున్సిపల్ డీఈ సాయినాథ్ గౌడ్ తో కలిసి డెకత్లాన్ నుండి చెన్నారెడ్డి ఎంక్లేవ్ వరకు ఉన్న రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత కొంతకాలంగా ఈ రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, మహిళలు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో లేదా సాధారణ సమయంలో కూడా ఈ గుంతల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.



ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించాలి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి స్థానిక కాలనీ వాసులకు, వాహనదారులకు ఉపశమనం కలిగించాలని తుంగతుర్తి రవి అధికారులను కోరారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఏ శైలజ డీ ఈ సాయినాథ్ గౌడ్ పనులను త్వరితగతిన చేపడతామని హామీ ఇవ్వటంతో వారికి కృతజ్ఞతలు తెలిపి తుంగతుర్తి రవి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, అమర్ సింహ రెడ్డి, రాజు, జయరాం, ప్రశాంత్, బాలకృష్ణ, రాం కుమార్, రాధే శ్యామ్, శేఖర్, శేఖర్ రెడ్డి స్థానిక కాలనీ నివాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి...

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 26:(తెలంగాణ పత్రిక)



విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి నామాపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్సై దేవిదాస్ కథనం మేరకు...గ్రామానికి చెందిన గనాజిగారి నర్సింలు(49) వ్యవసాయం చేసుకుంటూ జీవితం సాగిస్తున్నాడు. పొలం వద్ద పనుల కోసం బుధవారం ఉదయం ఇంటి నుంచి పొలం వద్దకు వెళ్లాడు.పొలంలో అడవి పందుల కోసం రక్షణగా ఏర్పాటు చేసిన కరెంటు తీగకు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో సమీపంలో ఉన్న పొలాల వద్ద ఉన్న స్థానికులకు ఫోన్ చేయగా అక్కడికి వెళ్లి చూడగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెంది ఉన్నాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి భార్య బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

# పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ప్రచార రధాలు ప్రారంభం



వేములపల్లి ఫిబ్రవరి26 తెలంగాణ పత్రిక:

వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామములో కాకతీయ కాలం నుండి ప్రసిద్ధి శ్రీ రామలింగేశ్వర జాతర ప్రచార రథాలను స్థానిక సర్పంచ్ పిల్లల సందీప్ తో కలిసి దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన కాలము నుండి శ్రీ రామలింగేశ్వర దేవాలయ చరిత్రను ప్రతి గ్రామాన ప్రచార రథాలు వివరిస్తాయని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాలెం రాజు, ధర్మకర్తలు బచ్చు జానయ్య, ముత్యాల వెంకటయ్య, కత్తుల లింగయ్య, పళ్ళ శేఖర్, కోల వెంకన్న,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పెరుమాండ్ల నగేష్, వల్లంపట్ల వెంకన్న,నాయకులు బంటు చుక్కయ్య గౌడ్,మేక మాణిక్యం,సలి కొలికోలిమిలా బిక్షమాచారి, వల్లంపట్ల కోటయ్య మెరుగు అరుణ్ పేర్ల శంకర్,పేర్ల గోపి,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ ని సత్కరించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

**- క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్, ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ) నూతన కమిటీ సభ్యులను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గురువారం తమ నివాసానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాల తర్వాత ఉప్పల్‌లో సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో తొలిసారిగా ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులను ఏకతాటిపై తీసుకువచ్చి ఐకమత్యంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు నూతన కమిటీ స్నేహబంధంతో సమన్వయంతో సమర్థంగా పనిచేసి మీడియా ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు రాబోయే రోజుల్లో కమిటీకి అవసరమైన సదుపాయాల కోసం ప్రభుత్వం వద్ద తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీడియా నిష్పక్షపాత ధోరణిలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. మీడియా క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని బేతి సుభాష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణిందర్, ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు, ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర జనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభం



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26:**

పేదలకు చౌక ధరలో నాణ్యమైన మందులు అందించాలనే లక్ష్యంతో జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ స్టోర్ ప్రజలకు ఉపయోగకరంగా నిలవాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ ఆస్బెస్టాస్ కమాన్ వద్ద సిహెచ్. భూపతి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర జనరిక్ మెడికల్ స్టోర్‌ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు అధికంగా నివసించే జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఈ మెడికల్ స్టోర్ ద్వారా తక్కువ ధరలకు అవసరమైన మందులు అందుబాటు లోకి రావడం ఆనందకరమన్నారు. ఇలాంటి సేవా భావంతో ఏర్పాటైన కేంద్రాలు దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, సీనియర్ నాయకురాలు తారక రాణి, సీనియర్ నాయకులు సుధాకర్, సాబేర్, క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాథ్, కార్తీక్ గౌడ్, బాలు నేత, ఎర్వ సాయికిరణ్, టీంకు గౌడ్, కరుణ, మేరీ, అల్లావుద్దీన్, గిరి, ఆశం తదితరులు పాల్గొన్నారు.


## సంజీవ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26:**

ఆపదలను తొలగిస్తూ భక్తులకు అభయాన్ని ప్రసాదించే దైవం ఆంజనేయ స్వామి అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ పి.పి.నగర్‌లో నూతనంగా నిర్మించిన సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభన కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంజనేయస్వామి ఆశీస్సులు భక్తులందరిపై సదా ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయడంలో కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు, పి. శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్, వివేక్, వెంకట్ రెడ్డి, భీమేశ్వర్ రావు, బాబా, నాయుడుస్ శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, ఆంజనేయులు, బోయిని మహేష్, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దండుగుల నవీన్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్ నూతన మున్సిపల్ పాలకవర్గానికి సన్మానించిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక )**

జహీరాబాద్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం అశోక్ హనన్ జావిద్ వైస్ చైర్మన్ వారి బృందం ఈ సందర్భంగాలో వారికి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ కోహిర్ పట్టణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మౌలిక సదుపాయాల కల్పన లోను పట్టణ సుందరీకరణలో నూతన పాలకవర్గం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు ముజఫర్ జమీల్ పాల్గొన్నారు.

# నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్య పై అధికారుల నిర్లక్ష్యం తగదు

**– అధికారులు మేల్కొని సమస్యను పరిష్కరించాలి ఆకుల సతీష్ డిమాండ్**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26:**

ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యకు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరే ప్రధాన కారణమని, తక్షణమే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. నిజాంపేట్ డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన సుమారు 2000 టన్నుల చెత్తను వెంటనే తరలించేందుకు రోజుకు కనీసం 50 లారీలను వినియోగించాలని ఆకుల సతీష్ కోరారు. అలాగే రోజుకు కనీసం 200 టన్నుల చెత్తను తరలించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. డంపింగ్ యార్డ్‌లో హిటాచీల సహాయంతో చెత్తను ఒక వైపుకు తరలించి, రోజువారీగా వచ్చే ఆటోలు లోపలికి వెళ్లేలా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య తీవ్రరూపం దాల్చడానికి కారణమైన డిప్యూటీ కమిషనర్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేసేందుకు జగద్గిరిగుట్ట డంపింగ్ శాటిలైట్ ట్రాన్స్‌ఫర్ సెంటర్‌ను సందర్శించినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కార సూచనలతో కూడిన వినతిపత్రాన్ని సైబరాబాద్ కమిషనరేట్



కు సమర్పిస్తామని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ సమస్యను అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

# "మూసీ గోస పై ప్రజలకు బీజేపీ భరోసా"

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26:**

మూసీ ప్రక్షాళన పేరుతో పేదలు, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చివేయడాన్ని భారతీయ జనతా పార్టీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చి వేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ, బాధితుల పక్షాన బీజేపీ చేపట్టిన పాదయాత్రలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు బాపూఘాట్, లంగర్ హౌస్, గండిపేట్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల ఇళ్ల పై గడ్డపార పడితే బీజేపీ ఊరుకునేది లేదన్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో ఇళ్లను తొలగిస్తే, తెలంగాణ నుంచి కాంగ్రెస్ ప్రక్షాళన జరుగుతుందని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల సొంత ఇల్లు ఒక కల అని, ప్రభుత్వ అనుమతులతో స్టాంప్ డ్యూటీ చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకుని, బ్యాంకు రుణాలు తీసుకొని ఇళ్లు నిర్మించుకున్న ప్రజలకు ప్రాజెక్టు పూర్తి వివరాలు వెల్లడించకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా



భయభ్రాంతులకు గురిచేయడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులో ప్రజలే తీర్పు చెబుతారని తెలిపారు. ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బాచుపల్లి బీజేపీ అధ్యక్షులు ప్రసాద్ రాజు నడింపల్లి, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సురనేని సుమన్ రావు, స్థానిక బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపికలు

**సంగారెడ్డి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..**

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల గారి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి శ్రీ. అఖిలేష్ రెడ్డి గారు తెలిపారు. ఈ ఎంపికలు మొదటగా మండల స్థాయి తేది 13.03.2026 నుండి 17.03.2026 లోపు మండల విద్య అధికారి ద్వారా నిర్వహించబడును. మండల కేంద్రంలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీలు తేది. 30.03.2026 & 31.03.2026 రోజున డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ స్టేడియం, సంగారెడ్డి యందు నిర్వహించనున్నాము. అర్హులు అయిన విద్యార్థిని, విద్యార్థులు Online Registration https://tgss.telangana.gov.in/ వెబ్ సైట్ లో తేది : 26.02.2026 నుండి 04.03.2026 లోపు పేరు నమోదు చేసుకోగలరు.

**అర్హతలు :**

1.ఎంపికలకు వచ్చే అభ్యర్థుల వయస్సు 4వ తరగతి కొరకు 8 సంవత్సరాలలోపు అనగా 01.09.2017 నుండి 31.08.2018 లోపు మధ్యలో జన్మించి వుండాలి. 2.నాల్గవ తరగతి చదువబోతున్న విద్యార్థులు అర్హులు. 3.మండల స్థాయిలో ఎంపికైన 4వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికలు తేది.30.03.2026 & 31.03.2026 రోజున డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ స్టేడియం, సంగారెడ్డి యందు నిర్వహించబడును. మండల మరియు జిల్లా స్థాయి క్రీడా పోటిలకు హాజరగు విద్యార్థిని, విధ్యార్థులు ఈ క్రింద తెలిపిన ధ్రువ పత్రములు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీ తమ వెంబడి తిసుకోనిరగలరు: 1.ప్రస్తుత పాఠశాల నుండి వయస్సు & స్టడీ సర్టిఫికేట్. 2.MRO/పంచాయతీ/ మున్సి పాలిటీ/ కార్పొరేషన్ నుండి జనన నమోదు ధృవీకరణ పత్రం. 3. 3వ తరగతి పురోగతి నివేదికల కాపీలు. 4.ఆధార్ కార్డ్ .5. కుల ధృవీకరణ పత్రం. 6.(5) ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు. జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి ఎంపిక కొరకు నిర్వహించబడే



పరిక్షలు: 1.Anthropometric: a) ఎత్తు b) బరువు 2.Motor qualities: a) 30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్ b) స్టాండింగ్ బోర్డ్ జంప్ c) 6X10 మీటర్ షటిల్ రన్ d) వర్టికల్ జంప్ e) ఫ్లెక్సిబిలిటి టెస్ట్ f) 1కేజీ. మెడిసిన్ బాల్ పు ట్ g) 800 మీటర్స్ రన్ 3. మెడికల్ టెస్ట్ : ఏజ్ వెరిఫికేషన్.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక:**

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం



చేశారు. వంట సిబ్బంది పరిశుభ్రతను పాటించడంతో పాటు, ఆహార పదార్థాలు తాజావిగా ఉండేలా చూడాలని, గడువు ముగిసిన పదార్థాలను వినియోగించొద్దని ఆదేశించారు. భోజనం బావుంది ప్రతి రోజు ఇలానే చేయాలని వంట సిబ్బందిని అభినందించారు. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తరచుగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా సమతుల ఆహారం అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని, విద్యార్థులు మంచి అలవాట్లు అలవరచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. వసతి గృహాల్లో సౌకర్యాలు పరిశీలనకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి పరిశీలన నివేదికలు ఇవ్వాలని తెలిపారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, భద్రతా పరమైన చర్యలపై దృష్టి సారించాలని, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు, ప్రహరీ గోడ పైభాగంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తోజగ్గారెడ్డి భేటీ రాజ్యసభ సీట్ల పై చర్చ

సంగారెడ్డి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ జాతి అధ్యక్షుడు మల్లికార్జున కార్యం కలిశారు. తెలంగాణలో రాజ్యసభ ఖాళీ అయిన స్థానాలు సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్, మీనాక్షి నటరాజన్ తో కూడా మాట్లాడానని, వి హనుమంతరావు కి, జెట్టి కుసుమార్కి రాజ్యసభ ఇవ్వాలని కోరారు. రాహుల్ గాంధీని, మల్లికార్జున్ కార్గి నీ కలవడానికి ఢిల్లీ వచ్చిన ను రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారు కాబట్టి మల్లికార్జున కలిసి వి హనుమంత రావుకి, జెట్టి కుసుమ సుకుమార్ కి రాజ్యసభ ఇవ్వాలని కోరాను. వారికి రాజ్యసభఅవకాశాలపై ఆలోచన చేయాలని కోరాను జడ్పీ కుసుమ కుమార్ యూత్ కాంగ్రెస్ లీడర్, స్టూడెంట్ లీడర్ కమ్మ సామాజిక నుంచి ఉన్నాడు కాబట్టి కమ్మ నాయకుడిగా అవకాశం ఇవ్వాలని కోరారు. జట్టి సుకుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్, వాళ్ల కుటుంబం నుంచి అందరు కాంగ్రెస్ లోనే ఉన్నారు హనుమంతరావు తెలంగాణలో అనేక ముఖ్యమంత్రులతో పని చేశారు మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారు. రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ ఆయనకు అవకాశాలు ఇచ్చారు వయసులో పెద్ద వ్యక్తి చురకైన వ్యక్తి కాబట్టి మరోసారి ఈ అవకాశం ఇవ్వాలని కోరారు. కార్య కమిటీలో చర్చిస్తామని హామీ ఇచ్చారు రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్దామని తెలిపారు.

## కామారెడ్డి క్రెడాయ్ నూతన కార్యవర్గం ఎన్నిక

- నూతన సభ్యులను ఘనంగా సత్కరించిన ఎర్రం విజయ్ గుప్తా

కామారెడ్డి, ఫిబ్రవరి 26 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )



క్రెడేయ్ కామారెడ్డి జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత బలోపేతం చేసి, పారదర్శకతతో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో కొత్త నాయకత్వం బాధ్యతలు స్వీకరించింది. ఎన్నికల ఫలితాల ప్రకారం నూతన బాధ్యులుగా అధ్యక్షుడిగా కొత్తింటి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లద్దూరి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ జమీల్ అహ్మద్, కోశాధికారిగా కోవూరు బాలరాజ్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు ప్రముఖ యువ వ్యాపారవేత్త ఎర్రం విజయ్ గుప్తా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిని స్వయంగా కలిసి శాలువాలు కప్పి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఎర్రం విజయ్ గుప్తా మాట్లాడుతూ, కామారెడ్డి అభివృద్ధిలో క్రెడాయ్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం నాయకత్వంలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు, రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కామారెడ్డి రియల్ ఎస్టేట్ రంగం మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం సత్సంబరాల మధ్య ముగిసింది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల జిల్లా నాలుగో తరగతి ఉద్యోగ సంఘం

- జిల్లా అధ్యక్షులు బొమ్మకంటి చంద్రయ్య

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26 జగిత్యాల జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రికి మంత్రివర్గంలో ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ గురించి నిర్ణయం తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రికి మంత్రి వర్గానికి తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల జగిత్యాల జిల్లా సంఘం తరఫునుంచి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వ పథకాలు ఏ కార్యక్రమం చేపట్టిన దానికి మా వంతుగా అన్ని కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయడానికి కోసం కృషి చేస్తామని చెప్పి పైన తెలిపిన కార్యవర్గం తెలపడం జరిగినది. అంతేకాదు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం అన్ని విధాల ఉద్యోగులకు అందిస్తున్నటువంటి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా సంఘం అధ్యక్షులు బి.చంద్రయ్య,కార్యదర్శి వేణు,ముజహిద్ ఖాన్,ఉపాధ్యక్షులు వీరయ్య,పట్టణ అధ్యక్షుడు, పట్టణ కార్యదర్శ,జిల్లా కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రకు మండల విద్యార్థులు

- సబ్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో

భిక్కనూరు ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)




మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు మండల వ్యాప్తంగా 11 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ పరీక్ష నిర్వహించిన విషయం పాఠకులకు తెలిసినదే, ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 39 మంది విద్యార్థిని/విద్యార్థులను ఎంపిక చేశారు,విద్యార్థుల్లో విజ్ఞానాసక్తి శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే లక్ష్యంతో క్రేమ్ ఫ్రీ ఇండియా వ్యవస్థాపకులు,జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంపికైన విద్యార్థులను గురువారం రోజు ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్,ఆర్,ఎస్,సి మరియు ఆజాద్ ఇంజనీరింగ్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ సందర్శనకు తీసుకెళ్లారు, ఈ విజ్ఞాన యాత్ర ద్వారా విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహ సాంకేతికత,ఆధునిక ఇంజనీరింగ్ పరిజ్ఞానం వంటి అంశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడినది అని తెలిపారు,ఈ యాత్రకు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కల్పించారు,భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్,మండల విద్యాధికారి రాజగంగారెడ్డి జెండా ఊపి విజ్ఞాన యాత్రను ఘనంగా ప్రారంభించారు.ఈ క్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హాజరై ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ఉన్నత లక్ష్యాల వైపు దారి తీస్తాయని పేర్కొన్నారు,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు, కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, ఉపాధ్యాయులు తమ్మల రాజు, స్వామి,అనూష,మంజుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాలసాహితివేత్త కిరణ్ కుమార్ అభినందనీయులు

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 26-02-2026



గురువారం నాడు బాలసాహిత్యవేత్త చింతకుంట కిరణ్ కుమార్ తను విద్యార్థుల చేత రచనలు చేయిస్తు విద్యార్థులను తెలుగు భాషా అభివృద్ధికి కృషి చేస్తున్న కిరణ్ కుమార్ ని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అభినందించారు. తను విద్యార్థుల చేత కవితలు, కథలు రాయించి పుస్తకం రూపంలో తీసుకుని రావటం అభినందించదగ్గ విషయం అన్నారు. చింతకుంట కిరణ్ కుమార్ బాలసాహిత్య పుస్తకాలు ఫ్లయింగ్ పక్షులు , యంగ్‌హార్ట్స్, పుస్తకాలను సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ కు అందచేశారు.తెలుగు భాషా అభివృద్ధికి బాల కవులను రచయితలను కిరణ్ కుమార్ ప్రోత్సహిస్తున్నరు.అన్నారు. మాతృ భాషా అభివృద్ధికోసం ప్రాథమిక పాఠశాల వరకు మాతృభాషలోనే విద్యా బోధన జరగాలని దానివల్ల విద్యార్థులలో మాతృభాషా పట్ల ఆశక్తి పెంపొందించడానికీ కవులు, రచనలు కృషి చేయాలన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విలేకరులు



కామారెడ్డి, ఫిబ్రవరి 26 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )

కామారెడ్డి పట్టణంలో సామాజిక సేవా కార్యక్రమం సందర్భంగా స్థానిక విలేకరులు ఉమారాణి శ్రీనివాస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ, వారి రోజువారీ కష్టసాధ్యమైన విధుల్లో ఉపయుక్తంగా ఉండేందుకు వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సేవల్లో సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించిన విలేకరులు, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకార కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాజు, కరీమోద్దీన్, అలీ, ప్రణీత్, అజీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందికి ప్రోత్సాహం అందించడం ఆనందదాయకమని ప్రజల సహకారం ఉండగానే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విలేకరుల ఈ చర్యను ఆమె అభినందించారు.

## సంగారెడ్డి 12 కోట్ల నిధులు ముందుకు సాగని బైపాస్ రోడ్డు పనులు



సంగారెడ్డి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ అతిథి గృహం నుంచి బసవేశ్వర విగ్రహం అంటే ముంబై హైవేకు అనుకొని ఉన్న రోడ్డు ఐదు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం ఏడాదిగా నిలిచిపోయింది. మంత్రి దామోదర రాజేంద్రసింహ 12 కోట్ల రూపాయలతో ఏడాది క్రితం ఈ పనులు ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా తవ్వి కంకర వేసి వదిలేయడంతో, గత ఆరు నెలలుగా పనులు జరగక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే బైపాస్ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు చూపించాలని కోరుతున్నారు.

## టేకుమట్ల లో శివరామాంజనేయుల ఆలయ భూమి పూజ...!

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక :

టేకుమట్ల మండల కేంద్రంలలో శివరామాంజనేయుల ఆలయ భూమి పూజలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి టేకుమట్ల మండల కేంద్రంలో నిర్మించబడనున్నశ్రీరామాంజనేయ ఆలయం ఆలయ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి హాజరై వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ,దేవాలయాలు కేవలం ఆరాధన స్థలాలు మాత్రమే కాకుండా మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి ఆలయాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి గ్రామ ప్రజలు అందిస్తున్న సహకారం అభినందనీయం అని, త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ జిల్లా నాయకుడు కోర సురేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య సుబ్బక్కపల్లె సర్పంచ్ బొడ్డు రాజేందర్ చాటకూల్ల తిరుపతి మేకల వీరారెడ్డి పంజాల కుమార్ శ్రీపతి శివ నూనెటి అరుణ్ కుమార్ బండపల్లి ఉపసర్పంచ్ ఆర్ అశోక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన పంటల పరిశీలన

**- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని పలు గ్రామాలలో, బుధవారం రోజున సాయంత్రం వీచిన ఈదురుగాడుపులకు, కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించిన, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, వ్యవసాయ శాఖ అధికారులు. నిన్న కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంటలను వెంగంపేట, కోబాల్ తండా గ్రామ పంచాయతీలో అధికారులు సందర్శించారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 14 గ్రామాలలో, 480 మంది రైతులు, 780 ఎకరాలలో మొక్కజొన్న పంట నష్టానికి గురైనట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న, ఓర్సు బిక్షపతి, పాల్ర్య సురేందర్, కట్ల నరేందర్ రెడ్డి, అదొండ యాకస్వామి, మల్లేశం, శ్రీను, చిరంజీవి, వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్, ఏఈవో అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




ముధోల్:ఫిబ్రవరి26(తెలంగాణ పత్రిక)

జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఆరైవ్- అలైవ్ కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఉదయం 10:30కు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముధోల్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వ హించే నేత్ర కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా లు ముఖ్యఅతిథు లుగా హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలతో పాటు కళ్ళజోళ్లను అందజేయడం జరుగుతుందన్నారు. సురక్షిత ప్రయాణానికి స్పష్టమైన చూపు మొదటి అడుగని పేర్కొన్నారు. డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఎ

## మంత్రి సీతక్క ని ఘనంగా సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్.



ఏటూరునాగారం, ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

దశాబ్దాల తమ చిరకాల కోరికను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు ఉద్యోగులు పెన్షనర్లకు 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపజేయడంతోపాటు ఉద్యోగులకు పెన్షనర్స్ కు ఆరోగ్య పథకాన్ని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం పట్లకు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మేడారం లో శ్రీమతి దానసరి అనసూయ సీతక్క గారిని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు పెద్ద సంఖ్యలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఉద్యోగులు పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య భీమాపథకాలు చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు 1998 వ్యాధులకు నగదు రహిత చికిత్సను పొందే విధంగా అవకాశం లభించడం నిజంగా వరమని ఇట్టి బిల్లు జారీ చేయడంతో పాటు క్యాబినెట్ సమావేశంలో పలు సానుకూల నిర్ణయాలను తీసుకోవడం తో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అని మరోసారి తెలియజేశారు అని ములుగు జిల్లా అధ్యక్షులు ఎం.సంపత్ రావు అన్నారు. అలాగే మంత్రి సీతక్క గారి చేతుల మీదుగా మహిళా దినోత్సవ గోడపత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏం సంపత్ రావు గారితో పాటు సెక్రెటరీ కందుల జీవన్ కుమార్ మరియు రాష్ట్ర జిల్లా నాయకులు ప్రకాష్ రెడ్డి కే కొమరయ్య దీప రెడ్డి ఎం రాజు రఫిక్ రాజేశ్వరరావు డి రాజు ప్రేమలత సునీత రహీం అహ్మద్, యశ్వంత్, దేవేందర్ రావు మొదలగు నాయకులు మరియు గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి26(తెలంగాణ పత్రిక)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం,కనీస వేతనాల పెంపు లేకపోవడం, కార్మికుల సామాజిక భద్రతా హక్కుల పరిరక్షణలో లోపాలు వంటి అంశాలపై ఈ నిరసన ప్రదర్శన, ధర్నా కార్యక్రమం జరిగింది..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రవణ్ ,తొర్తి శ్రీనివాస్ మాట్లాడుతూబీడీ కార్మికుల హక్కులు కాపాడాలని,బీడీ కార్మికుల వేతనాలు పెంచాలని,అన్ని రంగాల్లో కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని,ఆశ,అంగన్వాడీ కార్యకర్తల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాల పెంపు భద్రతా పథకాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు మూలం.కానీ ప్రభుత్వాలు పట్టించుకున్న పరిస్థితుల్లో లేవు, ఈపీఎస్ 95 పెన్షనర్లకు రూ 7500 లకు పెంచాలి, ఈ ఎఫ్ పి ఓ కనీస వేతన పరిమితిని పెంచాలని, కరీంనగర్లో



ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్. చేశారు,ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు,రైస్ మిల్ కార్మికులు,స్ట్రీట్ వెండర్స్, బి ఎం ఎస్ కార్యకర్తలు,బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రేణికుంట శంకర్,నక్క అరుణ్,ఆకుల తిరుపతి, మధుకర్, రాజేశం,సుమతి,స్వప్న,అనసూర్య,లక్ష్మీ,అనిత తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అన్ని రంగాలలో హక్కులు కల్పించాలని ప్రత్యేక పథకాలను అమలులోకి తీసుకువస్తున్నాం

**- మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం, ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మహిళ సాధికారతకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి లోకి తీసుకురావడానికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నామని, కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేస్తున్నామని , వయో వృద్ధులకు భరోసా కల్పించడం కోసం 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ప్రత్యేక మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క పంచాయతీరాజ్ శాఖ ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా గ్రామ సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాల ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే లక్ష్యంతో మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పథం లోకి తీసుకురావడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని ఈ పథకం ద్వారా అనేకమంది మహిళలు వివిధ వ్యాపార రంగాలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో ఉండే మహిళా సంఘాలు సమావేశాలకు నిర్వహించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారికి శాశ్వత భవనాలు నిర్మించాలని దానిలో భాగంగానే జిల్లాకు దాదాపు 42 శాశ్వత భవనాలు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ మహా జాతరలో మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేయడం



జరిగిందని, వీటి ద్వారా వారికి రెట్టింపు ఆదాయం లభించిందని , మహిళలు స్వశక్తితో ఎదగడానికి వారికి సకాలంలో వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధికి పాటుపడడం జరుగుతుందని పేర్కొన్నారు. 60 సంవత్సరాలు నిండిన మహిళలకు కూడా ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయడమే కాకుండా సంఘంలోని సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఆర్థిక బీమా కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

**- అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.దనసరి సీతక్క.**

ఏటూరునాగారం, ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని, జిల్లా లో వివిధ శాఖల లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవతలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి మేడారం లోని హరిత హోటల్ లో మేడారం మాస్టర్ ప్లాన్, జంపన్న వాగు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ నిర్మాణం, గోదావరి పుష్కరాల నిర్వహణ, వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, సెంట్రల్ లైటింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పలు అభివృద్ధి పనులపై జిల్లాస్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు నిర్వహించాలని అన్నారు. అదే విదంగా పూర్తయిన ఇండ్లకు డబ్బులు చెల్లించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మేడారంలో మరిన్ని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని, భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పించే విధంగా గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ఆదివాసి పూజారులతో సమావేశాలు నిర్వహించి వారి సూచన సలహాలు మేరకు పటిష్టమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని, మేడారం రహదారుల డివైడర్ మధ్య భాగంలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అదేవిధంగా జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించేలా చూడడం కోసం జంపన్న వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణం కోసం నిపుణులతో సర్వే నిర్వహించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో పెండింగ్ పనులు పూర్తి చేయడంలో అధికారులు నిమగ్నం కావాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలు పలు అంశాలు అన్ని సిద్ధం చేసుకోవాలని ఈ మూడు నెలలు వేసవి కాలంలో త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ నిధులను పకడ్బందీగా ప్రజల అభివృద్ధి కోసం వెచ్చించాలని, ములుగు జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించే విధంగా అభివృద్ధి పరచాలని అన్నారు. వచ్చే ఏడాది 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ల వద్ద ప్రజల సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు కనీస సదుపాయాలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరి పుష్కరాలకు ఈ ఘాట్



వద్ద భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, షామియానాలు వంటివి పక్కాగా అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కర ఘాట్ వద్ద మెట్లు, ఘాట్ వంటి వాటికి అవసరమైన మేర మరమ్మతులు చేయించాలని అన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రహదారికి మరమ్మతులు జరిపించాలని మంత్రి ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం జిల్లాలో నాలుగు పుష్కర ఘాట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందించే విధంగా చూడాలని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ లో కూలీల సంఖ్య పెరిగే విధంగా చూడాలని ఈ పథకం ద్వారా గ్రామానికి అవసరం అయ్యే పనులను ఎంపిక చేయాలన్నారు. అంతకుముందు మంత్రి సీతక్క ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని హరిత హోటల్ లో ఎస్ ఎస్ తాడ్వాయి మండల పరిధిలోని 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి / షాది ముభారక్ చెక్కులను దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి పంపిణీ చేశారు. ఏటూరు నాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న చిత్ర మిశ్రా ఐఏఎస్ ను రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా ప్రమోట్ చేస్తూ బదిలీ ఉత్తర్వులు వచ్చిన సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ సునీత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహ సేవ ఫౌండేషన్

**– ఐదు వేల రూపాయలు, యాభై కేజీల బియ్యం వితరణ**

కమలాపూర్ తెలంగాణా పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 26)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామంలో వేల్పుల ఓదెలు గతవారం క్రితం గుండెపోటుతో అకాల మరణశీ చెందాడు.ఆ కుటుంబానికి స్నేహ సేవ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్లసీతారాంరెడ్డిమరియు సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గ్రామ సర్పంచ్ కోడిగూటి చేరాలు, మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వ్యవస్థాపకులువర్కింగ్ ప్రెసిడెంట్ జనగాని సుమన్ ఆధ్వర్యంలో యాభై కేజీల బియ్యం అందించగా గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపీడీవో తొగరి హనుమయ్య పదిహేను వందల రూపాయలు,మాటూరి రమణ చారి ముఖ్య సలహాదారులు వేయి రూపాయలు సహాయక కార్యదర్శి కాంద్రగుల ప్రసాద్ వేయి రూపాయలు, స్పోర్ట్స్ కార్యదర్శి కన్నెబోయిన కిరణ్ యాదవ్ వేయి రూపాయలు, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దొబ్బెట కిరణ్ ఐదు వందల రూపాయలు, మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిగూటి చేరాలు, ఉప సర్పంచ్ జనగాని



చారిబాబు, స్నేహ సేవ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపీడీవో తొగరి హనుమయ్య, వర్కింగ్ అధ్యక్షుడు జనగాని సుమన్, యాదవ సంఘం అధ్యక్షులు తమ్మడబోయిన సంపత్, ఇసంపల్లి ప్రభాకర్, దాసరి ధనంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూముల కబ్జా యత్నం తహసీల్దార్‌కు వినతిపత్రం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక

అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి రక్షించాలంటూ మాజీ వైస్ ఎంపీపీ కోకల శ్రీనివాస్ నేతృత్వంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అవసరం ఉందని అధికారులకు వివరించారు. బీరంగూడలోని ప్రసిద్ధ శంభునిగుడి సమీపంలో ఉన్న సర్వే నంబర్ 783లో సుమారు 20 గుంటలు, సర్వే నంబర్ 767లో సుమారు 3 గుంటల ప్రభుత్వ భూమి ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ భూములను కొంతమంది అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికే అక్కడ ఆక్రమణలు బహిరంగంగా కనిపిస్తున్నాయని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ భూమిని రక్షించకపోతే భవిష్యత్తులో ప్రజా అవసరాలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు స్థలం కొరత ఏర్పడే ప్రమాదం ఉందని వినతిపత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత సర్వే అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించి స్పష్టమైన హద్దులు నిర్ణయించాలని, ఆక్రమణ దారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం



లో మాజీ వార్డు సభ్యులు సిహెచ్ లింగం గౌడ్, పట్లోళ్ల భాస్కర్ రెడ్డి మరియు అమీన్‌పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రమాణ కోసం సర్వం సిద్ధం



**– ప్రతిభ, అనుభవపూర్వక అభ్యాసంతో అబ్బురపరచనున్న వార్షిక వేడుక**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వార్షిక ఉత్సవం 'ప్రమాణ 2026'ను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈనెల 27, 28 తేదీలలో నిర్వహించనుంది. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మార్గదర్శనంలో స్టూడెంట్ ఆర్గనైజింగ్, లీడర్ షిప్ కమిటీ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది. ముందస్తు వేడుకలతో ఈ యేడాది ప్రమాణ ఆరంభమైంది. ఇందులో నృత్య, పాటల పోటీలు, ఆటో ఎక్స్ పో, ముఖాముఖి చర్చలను ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్లు అన్నింటిలో హైదరాబాద్ ప్రాంగణ అధికార మస్కట్ రోరోను ప్రదర్శిస్తున్నారు. ఇక తొలిరోజు ప్రమాణ 2026 ఆటో ఎక్స్ పోతో శుభారంభం కానుంది. ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, ప్రముఖ నేపథ్య గాయని గీతా మాధురి ప్రదర్శనతో పాటు DJ NANDZY యొక్క హై-ఎనర్జీ డీజే సెట్ వంటివి అలరించనున్నాయి. చివరి రోజు, ఈనెల 28న, కశ్యప్ ప్రదర్శనలు, డీజే స్వాట్రెక్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం ప్రదర్శనను ప్రేక్షకులు వీక్షిస్తారు. వాటికి నృత్యం, సంగీతం, నాటకం, సాంస్కృతిక యుద్ధాలు



వంటి ఉన్నత స్థాయి పోటీలు జతకలుస్తాయి. వీటికి అదనంగా, 'మూడు రోజులు మూడు అనుభూతులు' పేరిట మోటార్ స్పోర్ట్స్, గ్లామ్ అండ్ గాలా, ప్రధాన పాత్ర వంటి ఇతివృత్తాలతో నిర్వహిస్తున్నారు. 'ప్రమాణ ఉత్సవం కంటే ఎక్కువ. ఇది ఆచరణతో కూడిన అనుభవపూర్వక అభ్యాసం. ప్రణాళిక, బడ్జెట్, అమలు, సమన్వయం, సమయ నిర్వహణ వంటి విద్యార్థుల భవిష్యత్తు కెరీర్ కు అవసరమైన అన్ని ప్రధాన జీవన నైపుణ్యాలను ఆచరణాత్మకంగా నేర్చుకుంటారు. మరీ ముఖ్యంగా, ఆనందాన్ని ఆస్వాదిస్తూ నేర్చుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. బాధ్యత, వేడుకల సమతుల్యత ప్రమాణకు నిజమైన నిర్వచనం' అని ప్రమాణ విస్తృత ప్రభావాన్ని క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ వివరించారు. మొత్తంమీద, ప్రతిభ, నాయకత్వం, అభ్యాసం వంటివి తరగతి గదికి మించి నేర్చుకునే శక్తివంతమైన వేదికగా ప్రమాణ 2026 నిలుస్తుంది.

# పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సహకరించండి

**– తోషిబా యాజమాన్యాన్ని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్..**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక

పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తోషిబా యాజమాన్యాన్ని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం లో గల తోషిబా పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు పరిశ్రమ యాజమాన్యం సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ప్రధానంగా ఇటీవల పటాన్చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడం జరిగిందని.. శాశ్వత ప్రతిపాదికన అమీన్పూర్ పరిధిలోని సర్వేనెంబర్ 993లో కళాశాల భవనం, హాస్టల్ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. నిధుల కొరత మూలంగా భవన నిర్మాణ పనులు ముందుకు కొనసాగడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కళాశాల మరియు హాస్టల్ భవన నిర్మాణాల కోసం 45 కోట్ల 70 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు అంచనాల రూపొందించడం జరిగిందని వారి దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని పారిశ్రామిక రంగానికి అత్యంత ఆవశ్యకమైన ఇంజనీర్లను తయారు చేయడంలో పాలిటెక్నిక్ కళాశాల కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల



హాస్టల్ భవనాల నిర్మాణ కోసం పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు కేటాయించి.. అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పరిశ్రమ యాజమాన్యాకి విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లో పరిధిలో పారిశుధ్య నిర్వహణలో కీలకమైన వాహనాల కొనుగోళ్లకు సైతం సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులు అతి త్వరలో యాజమాన్యంతో చర్చించి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమ సిఎండి హిరోషి ఫురుట, డైరెక్టర్ మానవ వనరుల విభాగం కట్టుతోషి మారుమోతో, హెచ్ ఆర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా కూన వనిత బాధ్యతల స్వీకరణ చేపట్టారు



సంగారెడ్డి ఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ చైర్మన్ గా పూనవనిత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు సపోర్టుగా ఈజీ ఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో ఈ బాధ్యతలు చేపట్టారు. ఘనంగా జరిగిన ఈ బాధ్యతలకు శ్రీ జ్యోతిర్వాస్తు విద్యా పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గారు పూజలు నిర్వహించి, ప్రత్యేక ఆశీస్సులు అందించారు. మంచి రోజు ఈ రోజు మంచి వారమని ఈరోజు మున్సిపల్ చైర్మన్ గా పూనవనిత బాధ్యతలు స్వీకరించడం సంగారెడ్డి కాంగ్రెస్ వర్గాల్లో ఆనందోత్సవంగా ఉందని ఇలాంటి అప్పుడు కౌన్సిలర్లు అందరూ ఉండాలి కానీ కొంతమంది లేని సందర్భంగా బాధ్యతలు చేపట్టడం విశేషమని ఆమె తెలిపారు. బ్రహ్మశ్రీ మేషర శర్మ సిద్ధాంతి వాస్తు ప్రకారం మరియు ఆ యొక్క మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జరిగినటువంటి సమావేశానికి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వై చైర్మన్ షఫీ అహ్మద్ తో కలిసి పదవి బాధ్యతలు చేపట్టడం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి అనంత కిషన్ తో పాజి కూడా పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు భయాన్ని వీడనాడాలి




ముధోల్:26ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

పదో తరగతి విద్యార్థులు భయాన్ని విడనాడాలని మండల విద్యాధికారి గోపీడి రమణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎడ్ బిడ్, జెడ్పి హెచ్ఎస్ బాలికల ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి, గీత మోటివేషన్ స్పీకర్ లుగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు భయం లేకుండా రాయాలన్నారు. తక్కువ సమయంలో సబ్జెక్టుల వారీగా చదివే విధానాన్ని తెలియజేశారు. పరీక్షలు సమీపిస్తుండడంతో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలను రాయాలన్నారు. అనంతరం రభింద్ర పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని మా పాఠశాలలో నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, రబీంద్ర పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ పాలకవర్గం




భిక్కనూరు ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును గ్రామపంచాయతీ సర్పంచ్, పాలక వర్గ సభ్యులు తనిఖీ చేశారు, ఆహార పదార్థాల నిల్వ విధానం ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు,అనంతరం విద్యార్థులకు వడ్డించి కలిసి భోజనం చేశారు భోజనం చాలా రుచిగాఉంది అని సంతోషాన్ని వ్యక్తపరిచారు,ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయగౌడ్, ఉపసర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి,వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి,పిల్లిబాబు, శ్రీనివాస్,రాధా,నర్సింలు, మాధవరెడ్డి, నట్ట లింగం, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## వెదురు కర్రల బహిరంగ వేలం

ముధోల్:26ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)



మండలంలోని ముద్గల్ బ్యాంబు ఫామ్ నందు వెదురు కర్రల బహిరంగ వేలంను గురువారం నిర్వహించారు. ఈ వేలం పాట జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమశాఖ అధికారి బి.వి రమణ, ముధోల్ తహసిల్దార్ శ్రీలత ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట చేపట్టారు. అయితే వేలంపాటలో ఆరుగురు పాటదారులు పాల్గొన్నగ 100 కర్రలు చొప్పున రూ.4000 లకు ఆఫ్రోజ్ ఖాన్ వేలంపాట లో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బైంసా ఉద్యానపట్టు పరిశ్రమ అధికారి షేక్ జావిద్ పాష, ఉద్యన విస్తీర్ణ అధికారి మోహిన్, వేలం పాటదారులు పాల్గొన్నారు.

# గెలిచిన కౌన్సిల్లర్‌లకి సన్మానం



కామారెడ్డి, ఫిబ్రవరి 26 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )

కామారెడ్డి మున్సిపాలిటీలోని 7, 12,17, 18, 27,28, 31, 37, 45, 46, 47వ వార్డులలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరఫున గెలుపొందిన 11 మంది కౌన్సిలర్లను శనివారం ఘనంగా సన్మానించారు. కామారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గెలుపొందిన కౌన్సిలర్లకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసం ఉంచి గెలిపించారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా కౌన్సిలర్లు ప్రజాసేవలో ముందుండాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యంకె ముజీబోద్దీన్ మాట్లాడుతూ, గెలుపొందిన ప్రతి కౌన్సిలర్ పార్టీ బలాన్ని మరింత పెంచాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరించాలని అన్నారు. పార్టీ కార్యకర్తల సహకారంతో కామారెడ్డి మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని గెలుపొందిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**- వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్ళజోడు పంపిణీ చేసిన - సిపి గౌస్ అలం**



హుజురాబాద్ ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మండల కేంద్రం లోని స్థానిక వినాయక గార్డెన్లో వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,కళ్ళజోడు లను పంపిణీ చేసిన సిపి గౌస్ అలం.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అనునిత్యం రోజు రోడ్డు మీద నడిపే వాహనదారులు తప్పకుండా కంటి పరీక్ష నిర్వహించుకోవాలని జాగ్రత్త వహించాలని ముఖ్యంగా, లారీ డ్రైవర్లకు స్కూల్ ,స్కూల్ బస్సు డ్రైవర్ల కి చాలా జాగ్రత్తగా నడపాలని యాబై మీటర్ల దూరం రూల్ పాటించాలని,మీ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకొని తిరిగి సురక్షితంగా రావాలని కోరారు. కంటి పరీక్షలు చేసిన వారిలో కొందరికి మేజర్ గా ఆపరేషన్ అవసరం ఉన్నవారికి చేపిస్తానని తెలిపారు.ఆటో డ్రైవర్ల కి, ట్రాక్టర్ డ్రైవర్లకి కూడా కంటి పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీబీ మాధవి ,జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్ ,జమ్మికుంట రూరల్ సీఐ ,హుజురాబాద్ సిఐ,హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేణు ,వీణవంక ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో సబ్సిడీలో కుట్టు మిషన్ పంపిణి

**- సబ్సిడీలో కుట్టు మిషన్లను అందజేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 26:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ వారి ఆధ్వర్యంలో 50% సప్సిడితో మహిళలకు కుట్టు మిషన్స్ పంపిణీ మరియు ఉచిత శిక్షణ కేంద్రాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్స్ అందిస్తూ వారికి శిక్షణ ఇస్తూ ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా బలపరిచేందుకు ప్రయత్నం చేస్తున్న గ్రామ స్వరాజ్య సంస్థ వారిని అభినందించారు. మహిళలలు అందరూ ఈ అవకాశాన్ని సాద్వినియోగం చేసుకొని స్వయం కృషితో జీవిస్తూ ఆర్థికంగా బలపడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ , గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ స్వరాజ్యం సంస్థ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదవండి..లక్ష్యాన్ని సాధించండి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే ప్రత్యేక తరగతులు ప్రారంభం**

**- 8 వేల మంది విద్యార్థులకు సొంత నిధులచే ప్రత్యేక మోటివేషన్ క్లాసులు.. పరీక్షా సామాగ్రి పంపిణీ..**

పటాన్చెరు నియోజకవర్గ ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక

ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి.. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో.. పటాన్చెరు, జెపి కాలనీ డివిజన్లతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ఇంద్రేశం మున్సిపాలిటీ, పటాన్చెరు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 3000 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రయ్యచే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని



తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంట్లో ఫోన్లు, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధులచే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర రావు నాయక్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల హెడ్ మాస్టర్లు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పసిబిడ్డను హత్య చేసిన అగ్రకుల పెత్తందారుల పై చర్యలు తీసుకోవాలి

**- మచ్చా వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26

నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో 2026 ఫిబ్రవరి 18న జరిగిన మల్లన్న జాతరలో సిలికేశ్వరం గణేష్, తల్లి చంద్రకళ , భార్య మౌనిక, అక్క కీర్తి దైవ దర్శనం కోసం వెళ్లారు. వీరిని కులం పేరుతో దూషించి, దౌర్జన్యం, దాడి చేసి గణేష్ యొక్క 2నెలల పసి బిడ్డను ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు కులం పేరుతో దూషించి, దౌర్జన్యం, దాడిచేసి మానవమృగాల్లా ప్రవర్తించి, 2 నెలల పసిబిడ్డను హత్య చేశారు. ఈ ఘటన కు బాధ్యులైన వ్యక్తులను, కేసు జాప్యం చేస్తున్న పోలీసుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహిళలని కూడా చూడకుండా, నానా బూతులు తిట్టి అవమానించారు. ఇదేమిటని సోషల్ మీడియాలో ప్రశ్నించిన గణేష్‌ను మూడున్నర గంటల పాటు పైన పేర్కొన్న పెత్తందారులు ఒక గదిలో నిర్బంధించి చితకబాదారు. తన భర్తను కొట్టొద్దని కాళ్ళమీద పడి మౌనిక బతిమిలాడి వేడుకున్నా, కాళ్లతో తన్నారే కానీ, కనీసం కనికరించలేదు. ఘటన జరిగి 7 రోజులైనప్పటికీ నేరస్తులందరినీ అరెస్టు చేయలేదని అన్నారు. హత్య జరిగితే అటేమ్ టు మర్డర్ కేసు పెట్టడం అన్యాయం



అన్నారు. తక్షణమే 9మంది హంతకును అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపి, కఠినంగా శిక్షించాలని కోరారు. హంతకులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎసఐలను సస్పెండ్ చేయాలని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని కోరారు. కుల వివక్ష దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలనీ కోరారు.


# ఇంటర్మీడియట్ ద్వితీయ భాషా పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

**- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26


జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలుమార్చి 2026లో భాగంగా గురువారం నిర్వహించిన ద్వితీయ భాషా (తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, జీఎఫ్‌సీ) థియరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించబడినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించగా సాధారణ విభాగంలో 6,743 మంది, వృత్తి విద్యా విభాగంలో 1,895 మంది విద్యార్థులు కలిపి మొత్తం 8,638 మంది విద్యార్థులకు ఉండగా , అందులో సాధారణ విభాగంలో 6,622 మంది, వృత్తి విద్యా విభాగంలో 1,822 మంది కలిపి మొత్తం 8,444 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వెల్లడించారు. సాధారణ విభాగంలో 121 మంది, వృత్తి విద్యా విభాగంలో 73 మంది కలిపి మొత్తం 194 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒక మాల్ప్రాక్టీస్ కేసు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నమోదు చేయబడినట్లు తెలిపారు .పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు, తదుపరి రోజు పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు, ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు క్రమబద్ధంగా నిర్వహించబడినట్లు తెలిపారు .

# నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక:


నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు పాల్గొన్న వివాహ వేడుకలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి – రమాదేవి కుమార్తె



వివాహ వేడుకలో గొర్లవీడు వాస్తవ్యులు గోపు సుజాత – అశోక్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలోగొర్లవీడు గ్రామ వాస్తవ్యులు తిప్పిరెడ్డి శంకర్ రెడ్డి – పద్మ కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక:



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో అనూష వెడ్స్ లక్ష్మీనారాయణ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరుల ను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడు మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య జిల్లా నాయకుడు కుర సురేందర్ రెడ్డి దీజేవీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ నాయకులు శివ కృష్ణ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రేగొండ మండలం కొత్తపల్లి గ్రామంలో భూతం గీత రఘుపతి దంపతుల కూతురు శ్రేష్ట పటేల్ సారీ ఫంక్షన్ కుహాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెనంపల్లి పాపయ్య,మండల పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిప్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, ఉప సర్పంచ్ నీరటి రంజిత్, భూత్ అధ్యక్షులు జన్నుతుల రాజు, శ్రీరాముల రాజు, బత్తిని రమేష్, కుందమట్ల దేవేందర్, మండల ఉపాధ్యక్షులు శివకృష్ణ, మండల నాయకులు సత్తెనపల్లి శ్రీధర్, బీజేవైఎం నాయకులు దెబ్బెట కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత రంగాలకు 2971.20 కోట్ల రుణం అందజేస్తాం

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక:**




ప్రభుత్వము నుండి ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాలకు 2971.20 కోట్లు రుణాలు అందించడం లక్ష్యం కాగా డిసెంబర్ మాసం నాటికి 1937.21 కోట్ల రుణాలు అందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కన్సల్టేటివ్, జిల్లా స్థాయి రివ్యూ కమిటీ మరియు జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఈ, హౌసింగ్, విద్య, వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారుల కు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు. ఆయా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులను సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న నిధులు బ్యాంకర్లు నీడలా చేయొద్దని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు నెలకొల్పుకునేందుకు సెరికల్చర్ చేపట్టేందుకు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు సకాలంలో రుణాలు అందిచాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. పంట రుణాలు చెల్లించిన రైతులకు తిరిగి రెన్యూవల్ చేయడం లేదని, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయాన్ని ఆపుతున్నారని అన్నారు. రెన్యూవల్ కాకుండా ఇబ్బందులు పడే 100 మంది రైతులను చూపిస్తానని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రుణాలు చెల్లించని వారికి అవగాహన కల్పించి వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కానీ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు.బ్యాంకర్లు రుణాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ప్రజలు, రైతులతో మంచిగా ఉండాలని, అపుడే లావాదేవీలు బాగా జరుగుతాయని స్పష్టం చేశారు.మొండి కేసులు వివరాలు నాకు చెప్పండి నేను వసూలు చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా రిలేషన్ మెయింటైన్ చేయాలని సూచించారు. కొంతమంది బ్యాంకర్లు వల్ల మంచి రైతులు సైతం ఇబ్బంది పడుతున్నారని ... సక్రమంగా చెల్లించని వారు మంచిగా రుణాలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో డైరీ యూనిట్ కు మంచి అవకాశం ఉందని, డైరీ యూనిట్ ఎర్పాటు కు రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, యూబీఐ డిజిఎం, టిజిబి ఆర్ ఎం,ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం

**ఆత్మకూర్: ఫిబ్రవరి 26, (తెలంగాణ పత్రిక):**



తెలంగాణ ఉద్యమకారులు గురువారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కలసి, 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విజ్ఞాపన పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యంగా పరిగణించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన భరోసాలను గుర్తు చేస్తూ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు, ఆర్థిక భద్రత, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత, గృహ స్థలాలు వంటి అంశాలపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విజ్ఞాపన పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఉద్యమకారుల అభ్యర్థనలను శ్రద్ధగా విని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ఉద్యమకారుల పాత్ర అపారమని, వారి సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, సందెల సునీల్, మాజీ కార్పొరేటర్ ల్యాదల్ల బాలు, గుర్రం రఘు ప్రభాకర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎండి బాబు మియా (చిరు), లక్కర్స్ లింగమూర్తి తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా కొనసాగగా, తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని ఉద్యమకారులు వ్యక్తం చేశారు.

# కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్

**– శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, తెలంగాణ పత్రిక**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 వ తేదీ 2025 న బాధ్యతలు స్వీకరించారు. గరిమ అగ్రవాల్ కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకులు ఆశీర్వచనం అందించారు.అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన జంగంపేట కాంగ్రెస్ నాయకుడు

**– పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక**



రాష్ట్ర ప్రజలందరూ తిరిగి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట చెందిన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి రాంబాబు గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం.. కార్యకర్తల కృషితో నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ జెండా ఎగర వేసామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీనీ అభివృద్ధి పథంలో తీసుకొని పోవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, గంగా రెడ్డి, శంకర్, శ్రీకాంత్ గౌడ్, వెంకట్ రెడ్డి, మధు, దుర్గేశ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ రావు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు ప్రారంభం.

**నడిగూడెం ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)**



గ్రామాల్లో మహిళలను ఆర్థికంగా ఎదుగుదలకు మహిళా సంఘ బంధాలు బలోపేతం చేస్తాయని సర్పంచ్ మారోజు పార్వతమ్మ వెంకటాచారి అన్నారు. గురువారం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో వివో బిల్డింగ్ 10 లక్షల వ్యయంతో (పొదుపు మహిళా బృంద సమావేశ మందిరం)నకు తో గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ వెంకటాచారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న మహిళా సంఘాల బలోపేతం కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ.ఈ.లావణ్య, వెలుగు సిసి మహేష్,పంచాయతీ కార్యదర్శి అన్వర్, గ్రామ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, రాణబోతు శోభ, జానీ భాష, పుల్లయ్య, విజయ్, కరివిరాల గ్రామ సంఘ బంధం అధ్యక్షురాలు రణబోతు పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ ఉష, గ్రామ ప్రజలు పాతకోట్ల రవి, మిడిదొడ్డి శీను, సురేందర్ రెడ్డి, జానీ బేగం, మంగమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంకు ను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మున్సిపల్ చైర్మన్ సుధా బాలు



**మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 26:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి బ్యాంకును మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యొక్క బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలని తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి పేద ప్రజల కు అవసరాలను తీర్చాలని వారు అన్నారు. బ్యాంకుకు వచ్చే కస్టమర్ తో ఫ్రెండ్లీగా ఉండి వారికీ అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు అన్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ , కౌన్సిలర్స్ చక్రపాని, అవట శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాతూరి ప్రసాద్, నాగలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం – అపారమైన నష్టం

**– నేలవాలిన మొక్కజొన్న పంటలు, పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో నిన్న మధ్యాహ్నం ఒక్కసారి గా వీచిన గాలివాన బీభత్సం సృష్టించింది. ఈ అకాల వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలకొరిగాయి. గుంజేడు, కొత్తపెల్లి, రౌతుపల్లి,పెగడ పల్లి, మైలారం, గాంధీనగర్, గ్రామాల్లో పంట నష్టం తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్, ఏఈఓ రాజు క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న మొక్కజొన్న చేలను క్షుణ్ణంగా పరిశీలించారు.మండలంలో సుమారు 776 మంది రైతులకు 1436 ఎకరాల మొక్కజొన్న నష్టం వాటిల్లిందని, ప్రస్తుతం అధికారులు అంచనా వేశారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తా

**– సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్**




**ముధోల్,ఫిబ్రవరి26(తెలంగాణ పత్రిక):**

మండల కేంద్రమైన ముధోల్ లో కాలనీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తానని సర్పంచ్ షబానా బేగం ఏజాజోద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని 1వ వార్డ్ లో స్టానిక సర్పంచ్ ఆధ్వర్యంలో తాగునీటి సమస్య పరిష్కరించడంలో భాగంగా బోరు వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రజల కోరిక మేరకు నీటి సమస్య తలెత్తకుండా బోరు మోటారు వేయించడం జరిగిందని తెలిపారు. ఎల్లపుడు ప్రజల కొరకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్,వార్డ్ సభ్యులు నర్మదా గంగాధర్, నాజీయా అఫ్రోజ్ ఖాన్, కాలనీ వాసులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


# అంగన్వాడిలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట. ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక).**



చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో. అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సహాయ కమిటీని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అంజమ్మ మరియు సర్పంచ్ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో వేయడం జరిగిందని తల్లులకు పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో అందించే సేవలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్. ఉప సర్పంచ్ శేఖర్. అంగన్వాడి టీచర్ స్వప్న. వార్డ్ మెంబర్లు తుడుం సిద్ధరాములు. తలారి సిద్ధమ్మ. రిటైర్డ్ ఎంప్లాయ్ పండరి గౌడ్. స్కూల్ హెచ్ఎం పరమేశ్వర్ రెడ్డి. ఆశా వర్కర్ యేసుమని. ఆయా స్వరూప.వివో ప్రతినిధులు గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మలపల్లె సర్పంచ్ రవి నాయుడు...




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)26/02/26

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ గారిని గ్రామాభివృద్ధి కొరకు ప్రోత్సహించాలని కోరారు, తమ వంతు సాయిసహకారాలు చేస్తాను అని సానుకూలంగా స్పందించారు, మరియు తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన రవి నాయుడు గారిని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలపల్లి సర్పంచ్ తనయుడు రవన్న నరసింహులు భీమన్న నరసింహులు గౌడ్ మిట్టదొడి నరసింహులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన యువకుడు

తెలంగాణ పత్రిక భీమారం ఫిబ్రవరి 26



మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన రాజాం కు శస్త్ర చికిత్స సమయంలో రక్తం అవసరమని వైద్యులు సూచించగా, కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సంప్రదించారు. బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సూచన మేరకు ముందుకొచ్చిన భీమారం మండలం కమ్మరి పేట గ్రామానికి చెందిన అడువాలా రమేష్, రక్తదానం చేసి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచాడు. సమయానికి రక్తం అందడంతో రాజం ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన అడువాల రమేష్ ను బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ మరియు కుటుంబ సభ్యులు, గ్రామ స్తులు, ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

## మండల స్థాయి స్పెల్ బీ, పద్యాల పోటీలు




ఇల్లంతకుంట, ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి స్పెల్ బీ, పద్యాల పోటీలు ఉత్సాహంగా సాగాయి. విజేతలకు ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని, విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారని అన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, ప్రధానోపాధ్యాయులు సందీప్ రెడ్డి, బాలగౌడ్, రామలింగారెడ్డి, రవీందర్ రెడ్డి, బ్రహ్మం, రాజు, రమేష్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ చర్యలు చేపట్టిన రాంపూర్ గ్రామ సర్పంచ్

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26 బోధన్ మండలం.



బోధన్ మండలం రాంపూర్ గ్రామంలోనీ పలు వార్డులలో దోమల నివారణ కొరకు గురువారం రోజు గ్రామ సర్పంచ్ డోలే సాయికుమార్ ఆధ్వర్యంలో గ్రామ కార్మికులు మాలాతీ యన్ ద్రావణాన్ని గ్రామంలో పలువార్డులోని మురికి కాలువల్లో దోమల మందు పిచుకారి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ. పలు వార్డులో తిరిగి చేపడుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. గ్రామంలో పెరుగుతున్న దోమల బెడదను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలు తమ ఇండ్ల పరిసరాలలో నిల్వ నీరు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డోలే సాయికుమార్ , ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ కార్మికుల సిబ్బంది, పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

- పదో తరగతి విద్యార్థులు చదవాలి.. రాయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, తెలంగాణ పత్రిక



పీఎంశ్రీ కింద ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని జడ్పీ హై స్కూల్ లో అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత విద్యాలయంలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. పనుల్లో మరింత వేగం పెంచాలని, రానున్న 20 రోజుల్లో పూర్తి చేసి,వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యాలయం లో విద్యార్థులు సంఖ్య, ఎన్ని తరగతి గదులు ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలి**

అనంతరం పదో తరగతి విద్యార్థుల క్లాసు రూమ్‌కు వెళ్లి వారితో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి కీలకమని తెలిపారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. ఆ సమాధానాలు మరోసారి సమీక్ష చేసుకొని, ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దు కోవాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి**

ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. బొప్పాపూర్ గ్రామంలో మంద స్వరూప ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ పరిశీలించి, లబ్దిదారుతో మాట్లాడారు. నిర్మాణం ఎప్పుడు మొదలు పెట్టారు? రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిందా అని ఆరా తీశారు. మూడు విడుతల్లో కలిపి తనకు మొత్తం రూ. నాలుగు లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ దృష్టికి మంద స్వరూప తీసుకువెళ్లారు. మిగతా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్దిదారుకు కలెక్టర్ సూచించారు. తుది దశ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, హౌసింగ్ డీఈ ముజఫర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, టీజీఈడబ్ల్యూ ఐడీసీ డీఈ సత్యనారాయణరావు, ఎంఈఓ, ఏఈలు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షల కోసం విద్యార్థులకు తక్షణ బస్సు సౌకర్యం కల్పించాలి

- కంచర్ల రవి గౌడ్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, తెలంగాణ పత్రిక



ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్న ఈ కీలక సమయంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సిరిసిల్ల డిపో పరిధిలోని ప్రతి గ్రామానికి సమయానికి బస్సులు నడిచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కంచర్ల రవి గౌడ్ డిపో మేనేజర్‌ను కోరారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులు బస్సులు లేని కారణంగా ఆలస్యంగా చేరుకోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసు కోకూడదని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక మరియు అదనపు బస్సు సర్వీసులు వెంటనే ఏర్పాటు చేయాలని, పరీక్ష రోజుల్లో విద్యార్థులు ఎక్కడ చేతి ఎత్తినా బస్సులు తప్పనిసరిగా ఆపాలని డ్రైవర్లకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిపో అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్, వడ్లూరి వేణు, నవీన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ మహోన్నత స్వాతంత్ర సమరయోధుడు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, తెలంగాణ పత్రిక



బోయిన్ పల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బహుమతుల అందజేత నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో భారత దేశ స్వాతంత్ర ఉద్యమం లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశం పై వ్యాస రచన పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో గాను కృషి చేసిన మహోన్నత మైన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను నేటి తరం విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ లో ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలని తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకు వెళ్ళాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరీ శెట్టి భూమి రెడ్డి, నేతాజీ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఏడ పల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

- హాజరు శాతం 98.03% నమోదు

సంగారెడ్డిఫిబ్రవరి 26(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గురువారం ద్వితీయ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు. మొత్తం 15,515 మంది విద్యార్థులకు గాను 15,209 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 14,296 మంది, వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 913 మంది విద్యార్థులు హాజరైనారని తెలిపారు. మొత్తం 306 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, అందులో జనరల్ కోర్సుకు చెందిన 259 మంది, వృత్తి కోర్సుకు చెందిన 47 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం హాజరు శాతం 98.03% నమోదైందనీ, ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్/డీఐఈఓ 2 పరీక్ష కేంద్రాలను, డీఈసీ సభ్యులు 11 కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు 5 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్లు



14 కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవింద్ రామ్ తెలిపారు.

## మధ్యాహ్న భోజనం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించాలి

భిక్కనూరు ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)




భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల రైతు వేదికలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సునీత,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, మండల విద్యాధికారి రాజగంగారెడ్డి పాల్గొని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సోమవారం నుండి శనివారం వరకు నిర్దేశించిన మెనూ ప్రకారం చూసి శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని తయారు చేయాలని అదేవిధంగా వారానికి కచ్చితంగా మూడు గుడ్లు నాణ్యమైన నిర్దేశించిన ఆహార పదార్థాలతో కూడిన ఆహారం వండి వడ్డించాలని సూచించారు, ఈ క్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న రిజ్వాన్ బాషా షేక్

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)26/02/26**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో ముందుండటమే కాక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని పేరుగాంచిన అధికారి రిజ్వాన్ బాషా షేక్. జనగామ జిల్లా కలెక్టర్ గా రిజ్వాన్ బాషా షేక్ రెండేళ్లు పూర్తి చేసుకుని జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈనెల 27న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్న రిజ్వాన్ బాషా షేక్ తన విధి నిర్వహణలో అంకితభావం కలిగిన అధికారిగా పేరుగాంచారు. అక్షరాస్యతలో జోగులాంబ గద్వాల జిల్లా వెనకబడి ఉండడంతో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కలెక్టర్ ఈ ప్రాంతంలో విద్యా రంగాన్ని పరుగులు పెట్టించడమే కాక అన్ని రంగాల్లో గద్వాల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తారనడంలో అతిశయోక్తి లేదు. జనగామ జిల్లా కలెక్టర్ గా సంక్షేమ పథకాల అమలులో చేసిన విశేష సేవలు, అందుకున్న పురస్కారాలు ఆయన ప్రతిభకు తార్కాణాలుగా చెప్పవచ్చు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనగామ జిల్లాలో సాధించిన ప్రగతి, అందుకున్న పురస్కారాలు ఆయన నిబద్ధతకు కొలమానాలుగా చెప్పవచ్చు. అలాగే జనగామ జిల్లాలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అమలులో ప్రతిభ చూపినందుకు గాను 2025, అక్టోబర్ 9న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అందుకున్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు, ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి, సిబ్బందికి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఎన్నికల నిర్వహణను అధికారులు సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించినందుకు గాను 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని 2026, జనవరి 25న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా పురస్కారాన్ని కూడా కలెక్టర్ పొందడం జరిగింది. దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో నిర్వహించిన న ఎ స్ (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) – 2024 సర్వేలో జనగామ జిల్లా విద్యార్థులు తృతీయ తరగతిలో 16వ స్థానం, ఆరవ తరగతిలో 35వ స్థానం, 9వ



తరగతిలో 33వ స్థానం సాధించి, రెండు తెలుగు రాష్ట్రాల్లో కేవలం జనగామ జిల్లా విశిష్ట స్థానం సాధించడంలో విశేష కృషి చేసినందున 2025, సెప్టెంబర్ 5వ తేదీన గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను జనగామ జిల్లాలోని నిరుపేదలకు అందించేందుకు తరచు ఆయా ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటనలు చేసేవారు, వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించేవారు. జనగాం జిల్లాను రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ముందంజలో నిలబడేలా చేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీపై రావడం గర్వకారణంగా భావించవచ్చు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంకు గట్టు మండలం ఎంపిక కావడంతో నిర్దేశించిన అంశాల్లో 100% లక్ష్యాలను సాధించేందుకు కొత్త కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెడతారని చెప్పవచ్చు. అలాగే జిల్లాను అన్ని రంగాల్లో ముందుండేలా ఇక్కడి ప్రజాప్రతినిధులను, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పారదర్శకమైన పాలనతో గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో బీఎస్పీ నిరసన ర్యాలీ

**– "అగ్రకుల దురహంకారం నశించాలి పసికందు హత్యకు బాధ్యులకు ఉరిశిక్ష విధించాలి"**

**కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)**

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొమ్మర గ్రామంలో బీసీలపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. రెండు నెలల పసికందు బేబీ మౌనికను కాలితో తన్ని హత్య చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అగ్రకుల దురహంకారం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పై దాడులు, హత్యలు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కొమ్మర గ్రామ ఘటనలో నిందితుల పై వెంటనే మర్డర్ కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని బహుజనులు రాజకీయ అధికారంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అగ్రకులాల ఆధిపత్య రాజకీయాలకు ముగింపు పలికి బహుజన రాజ్య స్థాపన కోసం సమయం ఆసన్నమైందని హెచ్చరించారు.



ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేసుపాక కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి యాసం సిద్ధార్థ పూలే, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు విజయ్, నియోజకవర్గ ఇంచార్జులు కురిమెల్ల శంకర్, కొల్లాపూడి ప్రవీణ్ కుమార్, జిల్లా ఈసీ సభ్యులు గద్దల బాబురావు, పాక వెంకటేశ్వర్లు, కొండా చరణ్, బొమ్మెర రాంబాబు, ఇనగంటి సంపత్, చెన్నం మోహన్, కాల్వ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పసికందు హత్య ఘటన పై న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బీఎస్పీ నాయకులు స్పష్టం చేశారు.

## సీఎం, పిఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**– గూడూరు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**

మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ సహకారంతో, గూడూరు మండలంలోని పలు గ్రామాల క్షతగాత్రులకు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 6 లక్షల రూపాయలు మంజూరి చేయించగా, ఈ రోజు పాటిమీదిగుంపు మచ్చర్ల గ్రామానికి చెందిన, మల్లాల గణేష్ కు 60 వేల రూపాయల చెక్కును, అదేవిధంగా చితకుంట తండ గ్రామానికి చెందిన నూనావత్ కమ్లీ, భర్త కాస్నా కు కూడా 60 వేల రూపాయల చెక్కును, నునావత్ రమేష్ నాయక్ అందించారు. ఈ కార్యక్రమం లో చిరకుంట సర్పంచ్ బానోతు ఈర్యా నాయక్, ఉప సర్పంచ్ గుగులోత్ నరసింహ నాయక్, గుగులోత్ బాలు నాయక్, గుగులోత్ లక్ష్మణ్ నాయక్, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివకుమార్, కొర్ర నవీన్, తేజావత్ మంగులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి





**పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 26:(తెలంగాణ పత్రిక)**

పాపన్నపేట మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు శ్రీశైలం వివాహం మమతతో గురువారం రామతీర్థం లో గ్రామంలో ఘనంగా జరిగిది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి, మండల నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎరుకల. భూమయ్య కుమార్తె నిశ్చితార్థం కు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,పాపన్నపేట్ సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి. జగన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, నాయకులు సోములు, దుర్గయ్య, బాబా గౌడ్,అంటోని,మాణిక్య రెడ్డి,చంద్రశేఖర్,నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆచన్‌పల్లి వార్డులో దోమల నివారణ చర్యలు



**తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26 బోధన్ మండలం:**

బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి 1వ వార్డులో దోమల నివారణ కోసం మాలా తీయన్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. మున్సిపల్ కార్మికులతో కాలనీలోని మురికి కాలువల్లో దోమల మందు పిచుకారి చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పట్టణంలో పెరుగుతున్న దోమల సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, ఆచంపల్లి వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ శ్రీరామ్మూర్తి , కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డీకే. స్నిగ్ధ రెడ్డి గారి జన్మదిన వేడుకలు...




**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)26/02/26**

నాగర్ దొడ్డి తిరుమల్ అద్వర్యంలో డీకే. స్నిగ్ధ రెడ్డిగారి జన్మదినం సందర్బంగా. నాగర్ దొడ్డి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి విద్యార్థినీలకు నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నిగ్ధ రెడ్డి యూత్ తిరుమల్, శేఖర్, శివ, పాఠశాల విద్యార్థులు, విద్యార్థినీయులు,తదితరులు ఉన్నారు.

## వాటర్ ట్యాంకర్ బోల్తా వ్యక్తి మృతి





**చేగుంట ఫిబ్రవరి 26( తెలంగాణ పత్రిక)**

బొమ్మారం గ్రామానికి చెందిన మెట్టెల నాగరాజు తండ్రి నరసింహులు, కులము యాదవ,వృత్తి ట్రాక్టర్ డ్రైవర్ నిన్న తన యొక్క ట్రాక్టర్ పై రైల్వే ట్రాక్ పనులకు వాటర్ సప్లై చేస్తుండగా ప్రమాదవశాత్తు టాక్టరు ట్యాంకర్ బోల్తాపడగా బలమైన గాయాలు తాగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయము మరణించినాడు ఇట్టి విషయంలో మృతుని తండ్రి మట్టెల నరసింహులు తండ్రి లింగయ్య వయసు 43 సంవత్సరములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినది.

## మంజులాపూర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం.



**నిర్మల్ రూరల్ మండల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26**

ఈరోజు ఉదయం మంజులాపూర్ గ్రామంలో జిల్లా ఎస్పీ డా॥ జానకి షర్మిల ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు నిర్మల్ ఘా సాయికిరణ్ ఐపీఎస్ గారు మరియు సర్కిల్ ఎస్సైలు సిబ్బంది కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేయడం జరిగింది దీనిలో భాగంగా 56 బైకులు సీజ్ చేసి ఛానల్ ను చెక్ చేసి కట్టియడం చేయడం జరిగింది మరియు ప్రజలతో సైబర్ నేరాల గురించి, దొంగతనలా గురించి,రోడ్డు భద్రత గురించి గ్రామ ప్రజలకు ఘా సాయికిరణ్ గారు వివరించడం జరిగింది. ఇందులో SI రూరల్ లింబాద్రి, SI సారంగాపూర్ శ్రీకాంత్, SI దిలార్పూర్ రవీందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక పరిశ్రమ చెరువుకుంటలు కబ్జా పై తాహసిల్దార్ కు ఫిర్యాదు



**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)**

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో గల కావేరి పరిశ్రమ పక్కనే ఉన్న చెరువు కుంటలను అక్రమంగా మట్టి డస్ట్‌తో నింపి ఆక్రమిస్తున్నారని పరిశ్రమ పరిధిలో ఉన్న అంబారెడ్డి చెరువు. పాట్రోనుకుంటా. జేజేలు కుంట. మహమ్మదీయులకుంట. లంబడోనికుంట. ఈ కుంటలు అలుగులు ఆనకట్టలు మొత్తం డస్ట్‌తో నింపి కాలుష్యానికి పాల్పడుతున్నారని. ఉప సర్పంచ్ పెద్ద అక్బర్ తెలిపారు ఈ విషయం కంపెనీ యాజమాన్యానికి తెలియజేసినప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఇది పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుందని అందువల్ల మీరు స్పందించి అధికారుల ద్వారా స్థల పరిశీలన చేయించి చెరువు కుంటలను కాపాడి తగిన చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ మాలతి కీ వినతి పత్రం ద్వారా తెలియజేశారు ఫిర్యాదు చేసిన వాళ్లలో మహమ్మద్ లేకత్. తాళ్ల వినయ్ గౌడ్. బోసి పల్లి స్వామి. ఎర్ర చిలుకయ్య. పోచయ్య. బాలయ్య. శ్రీను. కిష్టయ్య పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు లకు సన్మానం.




**కోదాడ : ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)**

కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు లను గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త తాళ్లూరి నరసింహారావు సరిత, రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు శాలువా కప్పి బుకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాళ్లూరి నరసింహారావు మాట్లాడుతూ. సుదీర్ఘ రాజకీయ అనుభవం గల ఎర్నేని కుసుమ బాబుకి చైర్మన్ పదవి లభించడం కోదాడ పట్టణానికి ప్రజలకి ఎంతో శుభ సూచకమన్నారు. అదేవిధంగా ఎర్నేని కుసుమ బాబు లకు మంచి ఆలోచనతో చైర్మన్ పదవి బాధ్యతలను ఇచ్చినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రత్నవరం హైస్కూల్లో వాటర్ ప్యూరిఫైడ్ బహుకరణ...

**- ఆరో వార్డు మెంబర్ మిర్యాల శీను...**




**నడిగూడెం ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)**

ఈరోజు మిర్యాల శ్రీను వారి కుమార్తె రేణుక పేరు మీదగా రేణు కేర్ ఫౌండేషన్ నీ ప్రారంభిస్తున్న సందర్భంగా రత్నవరం గ్రామ హైస్కూల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి పిల్లలకు హెల్త్ పరంగా ఎలాంటి సమస్యలు రాకూడదని ఆలోచించి విద్యార్థుల కోసం వాటర్ ప్యూరిఫైయర్స్ నీ అమర్చడం జరిగింది ఇలాంటి మంచి పని చేయడం పైన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన కళ పై ఐదు రోజుల శిక్షణ

-మొదటిపేజీ తరువాయి

మొత్తం 30 మందికి గిరిజన సంప్రదాయక కళల పైన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ అనే అంశంపై ఐదు రోజుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాదులో 26 వ తేదీ నుండి 2 మార్చ్ వరకు నిర్వహిస్తున్నారు.శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులు ఐటిడిఏ ఉట్నూర్, ఎటునాగారం, భద్రాచలం, ప్లెయిన్ ఏరియా నుండి సంబంధిత ఐటిడిఏ అధికారుల ద్వారా నామినేట్ చేయబడి రావడం జరిగింది. వీరందరికీ భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారు. అదేవిధంగా పదిమంది గిరిజన ఆర్టిజన్స్ కు ప్రతిరోజు వెయ్యి రూపాయల చొప్పున ఆనరోరియం కూడా ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో టిఆర్ఐ సంచాలకులు డాక్టర్ వి సముజ్వల , టి ఆర్ ఐ సంగ్రహాలయ సంరక్షకులు డాక్టర్ డి సత్యనారాయణ , శిక్షణనిస్తున్న డైరెక్టర్ డా. సునీతా ప్రసాద్ బృందం, ట్రైనింగ్ కోఆర్డినేటర్ శ్రీమతి అజ్మీరా శైలజ , టిఆర్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ హెల్త్ కార్డుల పై అపోహలు వద్దు

**- ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26 జగిత్యాల జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వం జారీ చేయబోయే డిజిటల్ హెల్త్ కార్డుల పై అపోహలు వద్దని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఈరోజు ఓల్డ్ హైస్కూల్లో పని చేస్తూ ఈనెల లో ఉద్యోగ విరమణ పొందుతున్న రాళ్ల బండి సావిత్రి మోహన్ రెడ్డిస్కూల్ అసిస్టెంట్ (సోషల్) గారి సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ హెల్త్ కార్డుల నిర్వహణ ప్రత్యేక ట్రస్ట్ ద్వారా నిర్వహణ ఉంటుందని వారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్స్ కు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ ఈ స్కీము అన్లిమిటెడ్ గా వర్తిస్తుందని వారన్నారు. అదేవిధంగా సర్వీసు రూల్స్ కు త్వరలోనే పరిష్కారం లభించి పదోన్నతులు వస్తాయని వారన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసంశాసనమండలిలో ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని వారన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, పిఆర్సి సాధన కోసం త్వరలోనే ఉద్యమిస్తామని అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ప్రభుత్వంపై పోరాడుతామని వారన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే, సేవకు కాదు అని ఉద్యోగ విరమణ అనంతరం సేవ చేయాలని వారు అన్నారు అనంతరం సావిత్రి గారి సేవలను కొనియాడారు సావిత్రి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, పీ ఆర్ టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ సుజాత, జిటిఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానతకు విద్యార్థులే మూలం

**- బుద్ధునితో నా ప్రయాణం నాటక పోస్టర్ను ఆవిష్కరణ**

**మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 26:(తెలంగాణ పత్రిక):-**




అసమానతలు ,హింస దుఃఖం లేని, కుల మతాల అంతరాలు లేని శాంతి శాంతితో కూడిన సమతా సమాజాన్ని కలలుగన్న బుద్ధుడు, జ్యోతిరావు పూలే, కబీర్లు తన గురువులుగా ప్రకటించుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి స్ఫూర్తిలో రాసిన రాజ్యాంగపు లక్ష్యాల సాధన విద్యార్థుల చేతుల్లోనే ఉందని మరో గ్రంథాలయ ఉద్యమ కారుడు కస్తూరి ప్రభాకర్ అన్నారు. డా మువ్వా రామారావు డాక్టర్ రాజు మాట్లాడుతూ బుద్ధునితో నా ప్రయాణం అన్న నాటకం అంబేద్కర్ పై చూపిన ప్రభావాన్ని , ఇవాల్టి అసమ సామాజిక స్థితిలో కొనసా గుతున్న దుఃఖానికి వేదన కు పీడనకు, కుల మత ఆధిపత్యాలకు పరిష్కారం చూపిన బుద్ధిని బోధనలు ఇవాల్టికి అవసరం ఉందని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని మార్చి మూడున జరిగే బుద్ధునితో నా ప్రయాణం నాటకాన్ని చూసి స్ఫూర్తి పొందాలని కోరారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు వెంకటరమణ, విద్యార్థి నాయకుడు అజయ్, తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**- ఎస్సై శ్రీనివాస్ గౌడ్**

**పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 26:(తెలంగాణ పత్రిక)**




మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు...గురువారం సాయంత్రం నార్సింగి ప్రధాన చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు.కానిస్టేబుళ్లు ప్రవీణ్, వెంకటేష్, తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

**వెల్దుర్తి మండల ప్రతినిధి,ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక):**



వికలాంగుల హక్కుల సాధనకు అంకితమైన మహోన్నత వేదికగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి మెదక్ జిల్లా నూతన కార్యవర్గ కమిటీని బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు మెదక్ జిల్లా వడియారం లో ఘనంగా ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవస్థాపకులు మహమ్మద్ మున్నా విశిష్ట అతిథిగా, రాష్ట్ర అధ్యక్షులు షేక్ నయీమ్ ముఖ్య అతిథిగా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వేగ్గళం సీతాలత శ్రీదేవి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. వారి సమక్షంలో నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి, పూలమాలలతో సన్మానించి అధికారికంగా ప్రకటించారు. నూతన కార్యవర్గ సభ్యులు: జిల్లా అధ్యక్షుడు: మీర్ గయాజుద్దీన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు: శ్రీమతి వేగ్గళం సీతాలత శ్రీదేవి జిల్లా ఉపాధ్యక్షుడు: శ్రీ విట్టల్ జిల్లా ప్రధాన కార్యదర్శి: శ్రీ పురం చందు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు: శ్రీమతి పుట్టి చంద్రకళ జిల్లా సహకార్యదర్శి: బసుంపల్లి స్వామి జిల్లా సహాయ కార్యదర్శులు: షేక్ మూస , శ్రీ చాకలి శేఖర్ జిల్లా కోశాధికారి: శ్రీ మన్నే సాయిబాబా ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు, జిల్లా స్థాయిలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, పాలనా వ్యవస్థలో ప్రతినిధిత్వం కోసం నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు దివ్యాంగుల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. జిల్లాలో ప్రత్యేక పింఛన్లు, ఉపాధి హామీ అవకాశాలు, ఆసరా పథకాలు, విద్యవైద్య హక్కులు, పునరావాసం, వసతి సౌకర్యాల లభ్యత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు నూతన కమిటీ వెల్లడించింది. ఈ దిశగా సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా, పట్టణ ప్రాంతాల నుండి దివ్యాంగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 26 ఫిబ్రవరి**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. నూతన కలెక్టర్ కలెక్టరేట్ కు చేరుకోగానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్డీవో రమాదేవి పూలమొక్క అందించి స్వాగతం పలికారు.గురువారం మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యత చేపట్టిన కలెక్టర్ కు జిల్లా అధికారులు జిల్లా అధికారులు పూల మొక్కల తో స్వాగతం పలికి మర్యాదగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల గురించి డీఈఓ ను, ఇంటర్ విద్యార్థి గారిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ ఓ భుజంగరావు, జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్**

**ఏటూరునాగారం ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బ్యాంకర్లు ముందుకు సాగాలన్నారు. గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి ఎదుగుదలకు గాను సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బ్యాంకర్లకు సూచించారు. నూతనంగా ఏర్పడే మహిళా సంఘాల కు బ్యాంకు లింకేజీ రుణాలను అందించడానికి వారికి నూతన ఖాతాలను తెరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 60 సంవత్సరాలు నిండిన మహిళ వయోవృద్ధులతో ఏర్పాటు చేస్తున్న సంఘాలకు నూతన ఖాతాలు అందించడం వారికి అనుగుణంగా రుణ సహాయాలు అందించడానికి బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు.నిరుద్యోగ యువత స్వయం ఉపాధి మరియు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వ పథకాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి నియమ నిబంధనల ప్రకారం రుణాలు అందించే విధంగా చూడాలని పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాష్,నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్,ఆర్.బి.ఐ ఏజీఎం




యశ్వంత్ సాయి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం కమలాకర్ లతో కలిసి 2026-27 ఆర్థిక సంవత్సర ప్రొటెక్షన్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కొమురయ్య, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ధర్మ నాయక్, మత్స సంవర్ధక శాఖ సాల్మన్ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా పై చెరగని ముద్ర కలెక్టర్ రాహుల్ రాజ్

**- సమర్థవంతమైన పాలనతో అన్నీవర్గాల మెప్పు**

**- విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ**

**- 2025 సంలో సుమారుగా 300 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటనలు**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 26 ఫిబ్రవరి**

రెండు ఏండ్లలో మెదక్ జిల్లా సమాగ్రాభివృద్ధికి భివృద్ధికి ఎంతో కృషి చేశారు. అనేక శాఖలో సమూల మార్పులు సంతరించుకునెల పనిచేశారు. సమర్థవంతమైన పాలనతో అటు ప్రజా ప్రతినిధులను ఇటు జిల్లా అధికారులు, జిల్లా ప్రజల ప్రశంసలు పొందారు పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే..అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను అందించి తనదైన ముద్ర వేసుకున్నారు. కలెక్టర్ గా రాహుల్ రాజ్ ఆన్ డ్యూటీ 2025 సంలో సుమారుగా 300 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేశారు.కలెక్టర్గా మెదక్ జిల్లాలో కీలక మార్పులు తీసుకొచ్చారు. విద్యలో( ఎస్ఎస్సి) ఫలితాల్లో లో 93 నుంచి 97 శాతం ఉత్తీర్ణత పెంచారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లను ప్రోత్సహించారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించేలా చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ 2024లో 350 మరణాలు నమోదు అయితే 2025లో వాటిని 287కు తగ్గించడం అన్ని సమీక్షలు నిర్వహించి ప్రమాదాల నివారణకు కృషి చేశారు.ఈ ఆఫీసు, ప్లాస్టిక్ నిషేధం,పేపర్ లెస్ లాంటి వినూత్న కార్యక్రమాల అమలకు శ్రీకారంచుట్టారు.భూ భారతి దరఖాస్తులను పెద్ద ఎత్తున పరిష్కరించారు.



దాదాపు 10,000 దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించారు. వివిధ ఫైల్స్ ను ఈ ఆఫీసులో 2,500 పెండింగ్ ఫైలును పరిష్కరించారు.విద్యా శాఖలో. లో గ్రౌండ్ బేస్డ్ లెర్నింగ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేశారు. కలెక్టర్ రాహుల్ రాజ్ కు విద్యా, వైద్యమే ఊపిరి..పేద ప్రజలే ఆయన అతిథులు పాఠశాల కెళ్ళి విద్యార్థులకు పాఠం చెప్పడం ఆయన నైజం విద్యార్థుల్లో సైన్సు గణిత సామర్థ్యాలను పెంపొందించి వారిలోని సృజనత్మాకత ను వెలికి తీసిన గురువు జిల్లా కలెక్టర్ రాత్రి పగలు లేవు సెలవు రోజు లేవు, పండుగ రోజులు లేవు ప్రతి రోజు పాఠశాలకు వెళ్ళాలనే సంకల్పంతో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి పాఠాలు బోధించి వారి సందేహాలను నివృత్తి చేసిన కలేక్టర్గా పేరుతెచ్చు కున్నారు. వైద్య రంగంలో ఆయనది డిఫరెంట్ స్టైల్ కవిగా పాటలు రాసి జిల్లా ప్రజల మన్నలను పొందారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి , ఫిబ్రవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధ్యక్షతన బుధవారం దేశిప్రోగ్రాం శిక్షణ పూర్తి చేసిన 120ఇన్పుట్ డీలర్లకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగినది. ఈ 2023-24 బ్యాచ్ లో బిచ్కుంద నుండి 40 డీలర్లు, బాన్సువాడ నుంచి 40 డీలర్లు ,ఎల్లారెడ్డి నుంచి 40 డీలర్లు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇదే కార్యక్రమంలో ఫర్టిలైజర్ ఆప్ పైన రైతు బీమా పైన ఏ డి ఏ, ఎంఏఓలను సమీక్ష చేయడం జరిగినది. వీటిలో పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్కు సంబంధించిన డెత్ సర్టిఫికెట్స్, పోలీస్ ఫైనల్ రిపోర్ట్స్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్ ను వివిధ శాఖలకు పంపి తద్వారా రైతు బీమా క్లెయిమ్స్ను




రైతులకు త్వరగా బీమా సొమ్ము అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మినిస్టీరియల్ స్టాఫ్ , డీలర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య మెదక్ గా తీర్చిదిద్దడం లక్ష్యంగా విస్తృత తనిఖీలు

**- అర్ధరాత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వైద్యశాలలను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీలు**

**- ప్రజా ఆరోగ్య వ్యవస్థను మరింత పటిష్ట పరిచే లక్ష్యంగా ముందుకు**

**- సిబ్బంది సమయపాలన , రోగులకు అందిస్తున్న వైద్య సేవలు**

**- ఆస్పత్రి పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 26 ఫిబ్రవరి**

అర్ధరాత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వైద్యశాలలను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీలు రాత్రి 12 గంటల సమయంలో రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు .అర్ధరాత్రి 12 గంటల సమయంలో రామాయణపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించగా నైట్ డ్యూటీ లో ఉండాల్సిన డాక్టర్లు, నర్సులు పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు. రోగులకు అందిస్తున్న ఎమర్జెన్సీ కేసుల వివరాలు, ఆస్పత్రి పనితీరు సుదీర్ఘంగా పరిశీలించారు అనంతరం సుమారు ఒంటిగంట ప్రాంతంలో తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి అప్పుడే ప్రమాదవశాత్తు గాయాలతో ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్న రోగి తో మాట్లాడటం జరిగింది. ఆసుపత్రులలో ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి విభాగాలను పరిశీలించడం జరిగింది విధులలో ఉండాల్సిన డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల హర్ష వ్యక్త చేశారు.రాత్రి రెండు గంటల సమయంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి చేరుకొని అన్ని విభాగాలు పరిశీలించి, డెలివరీ కేసులను వాకబు చేసి ,ఒక డెలివరీ కేసు సంబంధించి మంచి చికిత్స అందించాలి సిబ్బందికి



సూచించారు. అనంతరం కౌడిపల్లి కి పి హెచ్ సి కి చేరుకొని విధుల్లో ఉండాల్సిన సిబ్బంది ఉన్నారా లేరా అని ఆరా తీశారు. అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలో అన్ని వైద్య శాలల్లో డాక్టర్, స్టాఫ్ నర్సులు,పారామెడికల్ సిబ్బంది, ఇతర వైద్య సిబ్బంది అందరూ విధుల్లో నిమగ్నం అయినందున హర్షం వ్యక్తం చేస్తూ ..జిల్లాలో వైద్య సేవలు గతంలో కంటే చాలా మెరుగైనవని సంతోషం వ్యక్తం చేశారు.రాత్రి వేళల్లో ,సెలవు రోజుల్లో,పండుగ పూట కూడా ఎప్పుడూ ఆకస్మిక తనిఖీ చేసిన కూడా ఆరోజు విధుల్లో ఉండాల్సిన వైద్య సిబ్బంది విధుల్లో ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇదే స్ఫూర్తి తో ఇంకా మెరుగైన వైద్య అందించాలని వైద్య సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం



**పాపన్నపేట, మండలం రిపోర్టర్ ఎం రవీందర్ ఫిబ్రవరి 26:**

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థుల స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు పదవ తరగతి విద్యార్థులు పాఠాలు బోధించారు. కలెక్టర్ గా మహేశ్వరి అదనపు కలెక్టర్ గా సంధ్య, డి ఈ ఓగా జనార్దన్, ఎంఈఓగా మల్లికార్జున్ , ప్రధానోపాధ్యాయులుగా హిమజ తమవంతు పాత్రను పోషించారు. ఉపాధ్యాయులుగా గౌతమి సల్మా , ఆక్షిత ,అక్షర, ధనుష్ ,లక్ష్మీ నారాయణ , దుర్గా ప్రసాద్ ,.అక్షర వ్యవహారించారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని గాజులగట్టు గ్రామ వాస్తవ్యులు, ఇల్ల కుమార స్వామి మాతృమూర్తి ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఏడవ తరగతి బాల్య మిత్రులు అందరూ, ఇండ్ల కుమారస్వామికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదానంతరం 15000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, చిరు కానుకగా తమ బాలమిత్రునికి అందించారు. తమ మిత్రుల లో ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా మేమున్నామంటూ ముందుకు వచ్చే ఏడవ తరగతి మిత్రులందరికీ ధన్యవాదాలు వారి కుటుంబ సభ్యులు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో నాయిని అశోక్, కామగాని శ్రవణ్, కుండే ఐలయ్య , కుండె కుమార స్వామి, డి ఎస్ వీరన్న, కుండే కట్టయ్య, కుండే కొమురయ్య, కామగాని నవీన్, యాకుబ్ పాషా, తాళ్ల పెల్లి అశోక్, బషీర్, కోరే కళ్యాణ్, కామగాని వెంకటేష్, రాయపురం దేవేందర్, బురగానే సురేష్, పైండ్ల సంపత్, తాళ్ల పెల్లి యాకయ్య, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ బ్యాంకు మిత్ర అసోసియేషన్ ఆఫ్ ఇండియా సోషల్ మీడియా జిల్లా ప్రచార కార్యదర్శిగా గంట.కృష్ణయ్య యాదవ్ నియామకం

**వేములపల్లి ఫిబ్రవరి 26: తెలంగాణ పత్రిక:**



ఆల్ బ్యాంకు మిత్ర అసోసియేషన్ ఆఫ్ ఇండియా సోషల్ మీడియా నల్లగొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా గంట.కృష్ణయ్య యాదవ్ ఏకగ్రీవ ఎంపిక.ఆల్ బ్యాంక్ మిత్ర అసోసియేషన్ ఆఫ్ ఇండియా సోషల్ మీడియా నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా అసోసియేషన్ రూల్స్ ప్రకారం బాధ్యతలను నిర్వర్తి స్తామని వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన గంట కృష్ణయ్య యాదవ్ తెలిపారు. గురువారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దొమ్మేటి సైదులు అనుమతితో గంట. కృష్ణయ్య యాదవను ప్రచార కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా క్రిష్ణయ్య యాదవ్ మాట్లాడు తూ ఆల్ బ్యాంకు మిత్ర అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూల్స్ ను అంగీకరిస్తూ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. ఏడాది కాలం పాటు ఈ పదవి ఉంటుందని చెప్పారు.అసోసియేషన్ రూల్స్ను పాటించకుండా పొరపాట్లు జరిగిన స్వచ్ఛందంగా ఈ అసోసియేషన్ నుంచి తొలగించవచ్చని స్వయంగా తానే తప్పుకుంటానని చెప్పారు.అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలుపుతూ నాకు ఈ బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక కుప్పలు సీజ్ చేసిన పోలీసులు, రెవిన్యూ శాఖ



**పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 26:(తెలంగాణ పత్రిక)**

పాపన్నపేట మండలంలోని గాజుల గూడెం గ్రామ శివారులో అక్రమంగా గాడిదలతో ఇసుక నిలువ చేస్తూ అర్ధరాత్రి అక్రమంగా అమ్ముకుంటు న్నట్లు స్థానిక పోలీస్, రెవెన్యూ శాఖ, తెలియడంతో అకస్మాత్తుగా సంయుక్తం గా దాడులు నిర్వహించి, దాదాపుగా 30 అక్రమ ఇసుక కుప్పలను సీజ్ చేయడం జరిగిందని పోలీస్, రెవెన్యూ యంత్రాంగం తెలిపింది.

# జాబ్ మేళాలో 23 మంది ఎంపిక



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో కెరీర్ గైడ్ అండ్ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 23 మంది విద్యార్థులు ఎంపికైనట్టు కళాశాల కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ శ్రవణ్ కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ విజయలక్ష్మిలు తెలిపారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ వివిఎల్ఆర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా,హానర్ ల్యాబ్, శోధన ల్యాబ్ కు ఇంటర్వ్యూ లు నిర్వహించి ఎంపిక చేసుకున్నట్టు తెలిపారు ఇంటర్వ్యూలకు 45 మంది విద్యార్థులు హాజరు కాగా 23 మంది విద్యార్థులను సెలెక్ట్ చేసినట్టు కంపెనీ ప్రతినిధులు తెలిపారు ఈకార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, శరత్ బాబు, ప్రశాంత్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ వై. ఆంజనేయులు, ధర్మపురి, వాణి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కే వి బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్ భార్గవి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## జుక్కల్ అభివృద్ధి పై కలెక్టర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే



కామారెడ్డి, ఫిబ్రవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గం నకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పై జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావ్ గురువారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి అభివృద్ధి పనుల పై చర్చించారు. వైద్యం,గృహనిర్మాణం, సాగునీరు, అటవీ, పర్యాటక శాఖలకు సంబంధించిన పనుల పురోగతి పై చర్చించి ప్రజలకు మెరుగైన సేవలు అందించి జుక్కల్ నియోజకవర్గం ను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## మెదక్ జిల్లా పోలీస్ శాఖకు (IOC) రెండు పెట్రోల్ బంకుల మంజూరు

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 26 ఫిబ్రవరి

మెదక్ జిల్లా పోలీస్ శాఖకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (IOC) కు సంబంధించిన రెండు పెట్రోల్ బంకులు మంజూరయ్యాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు.ఈ రెండు పెట్రోల్ బంకుల్లో ఒకటి శంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలో, రెండవది మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన (ఆవుసులపల్లి గ్రామ పరిధిలో) ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. శంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలో మంజూరైన పెట్రోల్ బంకు నిర్మాణ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉండగా, ఈ రోజు ఆవుసులపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ రెండు పెట్రోల్ బంకులు పూర్తిగా పోలీస్ శాఖ ఆధీనంలో నిర్వహించబడతాయని, నిర్మాణ పనులు పూర్తైన అనంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, రంగా నాథ్, సీఐ లు జర్జ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలందర్, రామ కృష్ణ, ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులు

- కలెక్టర్ చెరువుతో జిల్లాకు పథకాల పంట

కామారెడ్డి ,ఫిబ్రవరి 26 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ లో భాగంగా గోల్డ్ మెడల్స్ 7, సిల్వర్ మెడల్ 8, కాంస్య పతకాలు బాల్ బ్యాట్మెంట్‌లో రాష్ట్రంలో ప్రథమ స్థానంతో పాటు లక్షరూపాయలు నగదు బాలురు అండర్ 20 రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం 75 వేల రూపాయల నగదు సెపక్ థాక్రా మహిళల విభాగం లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి, 75 వేల రూపాయల నగదు హాకీ అండర్ 19 లో బాలికల విభాగం లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి తో పాటు 50 వేల రూపాయల నగదు నెట్ బాల్ అండర్ 19 లో బాలుర విభాగం లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి 50 వేల రూపాయల నగదు బహుమతి పొందిన జిల్లా క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు, నిర్వహణకు భోజన వసతులకు సంబంధించి ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఫండ్ కింద 2 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ పథకాలు సాధించిన క్రీడాకారులు ఆర్థిక సహాయంగా ముగ్గురు పరుశురాం, ఆనంద్, ఈశ్వర్ లకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున 75 వేల రూపాయలు గత డిసెంబర్ లో ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా చొరవచూపి జిల్లాకు పతకాల సాధించే విధంగా కృషి చేశారు. జిల్లాకు ఇన్ని పథకాలు సాధించిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఇదే విధంగా ప్రతీ సారి పథకాలు సాధిస్తూ క్రీడా హబ్ గా మార్చుడానికి అన్ని క్రీడాసంఘాలు కృషి చేయాలని కోరారు. లాంగ్ జంప్ జావలింగ్ త్రో బంగారు పతకం పరుశురాం , 800 మీటర్స్ ఈశ్వర్ సిల్వర్, లాంగ్ జంప్ శ్రీనిధి వెండి పథకం, జావలింగ్ త్రో ఈశ్వర్ ప్రసాద్, కాంస్య పతకం, అమృత, కాంస్య పతకం, బాక్సింగ్ స్వేటిజ 48 కేజీల విభాగం లో బంగారు పతకం, రోయింగ్ అండర్ 14 బాలికలు డబుల్స్ లో బంగారు, సింగ్ లో వెండి పథకం విద్యా సాయి సాధించారు. యోగా లో సహస్ర, సింధుజా, సునీత బంగారు పతకాలు, సిల్వర్ కవిత, శిరీష, కుస్తీ పోటీలలో ప్రభాస్, భాస్కర్ సిల్వర్, జ్యోతి, అనిల్, ప్రవీణ్ కాంస్య పతకాలు, కరాటే లో వంశీ సిల్వర్ , రోహిత్ కాంస్య పతకం, క్యారమ్ డబుల్స్ లో ప్రణయ్, రాజు కాంస్య పతకం లు సాధించి జిల్లాకు రోల్డ్ మోడల్ గా నిలిచారని కలెక్టర్ అభినందించారు. పైన తెలిపిన వ్యక్తిగత క్రీడలలో బంగారు పథకానికి 20 వేల రూపాయలు వెండి పథకానికి 15 వేల రూపాయలు కాంస్య పతకం నకు 10 వేల రూపాయలు మొత్తంగా 6 లక్షల 89 వేల రూపాయలు, ట్రోఫీ తో పాటు నగదుగా పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, రంగ వెంకటేశ్వర గౌడ్, డీఈవో సలాం, అన్ని క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత అవగాహన కల్పించే బ్రాండ్ అంబాసిడర్ కావాలి

- ప్రమాదాలు విధి రాత కాదు మన నిర్లక్ష్య ఫలితం
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి తె(లంగాణ పత్రిక) 26 ఫిబ్రవరి

రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ౕతీతీఱజవ౼ౕశ్రీఱజవ ఋఎఝ్ఋఱస్త్రఱ-2026 రెండవ విడుతలో భాగంగా గురువారం నర్సాపూర్ పట్టణంలోని బీవీఆర్‌ఐటి కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే బ్రాండ్ అంబాసిడర్‌గా మారాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు కూడా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. పూర్వకాలంలో ప్రజలు వ్యాధులతో సరైన వైద్యం లేక లక్షల సంఖ్యలో మృతి చెందేవారని, నేడు సాంకేతికత అభివృద్ధి చెంది కరోనా వంటి మహమ్మారికే మందు కనుగొన్నామని, అయితే ప్రస్తుతం లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలా వరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. రోడ్డు పై ట్రాఫిక్ పోలీసులు ఉన్నా లేకపోయినా వాహనాలు నడిపేటప్పుడు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించేలా సివిక్ సెన్స్ ప్రతి ఒక్కరిలో ఉండాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను గౌరవిస్తూ, తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, ఓవర్‌లోడింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత పై క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు హెల్మెట్లను బహుమతులుగా జిల్లా ఎస్పీ అందజేశారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రత అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు జాన్ రెడ్డి, సందీప్ రెడ్డి, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్ ఆర్ ఫౌండేషన్ సేవలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్

- సీఎం కప్ విజేతలకు అభినందనలు
- కామారెడ్డి కలెక్టరేట్‌లో అభినందన కార్యక్రమం

కామారెడ్డి ,ఫిబ్రవరి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో సేవా కార్యక్రమాలతో ముందంజలో ఉన్న ఎస్‌ఆర్ ఫౌండేషన్ సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలైన బిబిపేట మండల కరాటే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో మెరిసిన కరాటే విద్యార్థులు డాకూరి రోహిత్, మైనస్ 63 కేజీల విభాగంలో బ్రౌన్స్ పతకం, చిట్టబోయిన వంశీ , సిల్వర్ పతకం సాధించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లాభాపేక్ష లేకుండా విద్యార్థుల అభివృద్ధికి, క్రీడలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఎస్ ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామానికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనీ, పేదలకు మరింతగా సేవలు అందిస్తూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఫౌండేషన్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విట్టర్, జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బిబిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పరా రవీందర్ రెడ్డి, మాందాపూర్ సర్పంచ్ హరీష్, కుమ్మరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గునుగుపూలు పుస్తక ఆవిష్కరణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 60 మంది విద్యార్థులచే రచించబడిన కవితా సంపుటి "గునుగుపూలు" పుస్తకంను గురువారం రోజున ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సంటి గంగారం బాలసాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లు వాసరవేని పరుశ రాములు తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు బాల సాహితివేత్త, గరిపల్లి అశోక్ గ్రామ సర్పంచ్, పిట్ల ఎల్లయ్య గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొని విద్యార్థుల కవితలను ప్రశంసించారు కవులు సమాజాన్ని మేల్కొల్పేవారని, సమాజంలో ఉన్న కుళ్ళును కడిగే సబ్బు వంటిది కవిత్వమని, కవులుగా మారే వారి ఆలోచన అత్యున్నతంగా ఉంటుందని, భవిష్యత్తులో మంచి ఆలోచనతో ఉత్తమ కవులుగా మారి, సమాజాన్ని మార్చే కవితలు రాయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారం మరియు వక్తలు పేర్కొన్నారు. అనంతరం కవిత పుస్తక సంపాదకులు పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు ముత్యాల నరేందర్ కాలువ రాజయ్య లను పుస్తక సమీక్ష చేసిన పర్స రిషిక లను అతిథులు అభినందించడం జరిగింది కార్యక్రమానికి పుస్తక ముద్రణకు 1975-76 లో అదే పాఠశాలలో 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాల్గొని ఆర్థిక సహకారం అందించి, పుస్తకావిష్కరణకు తోడ్పడ్డారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి





**- రోడ్డు భద్రత..జీవన రక్ష వేగం కంటే ప్రాణం మిన్న అని..**
**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం..**

హుజురాబాద్ ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక)

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పిలుపునిచ్చారు. గురువారం సింగాపురం పరిధిలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన 'రోడ్డు భద్రత – అవగాహన' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి రోజూ ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు కేవలం ఒక వ్యక్తి మాత్రమే చనిపోవడం లేదని ఆ కుటుంబం మొత్తం వీధిన పడి విషాదంలో మునిగిపోతుందని గుర్తుచేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఇది కేవలం జరిమానాల నుంచి తప్పించుకోవడానికి కాదు, ప్రాణాలను కాపాడుకోవడానికి అని గుర్తించాలన్నారు. జంక్షన్ల వద్ద, రోడ్డు దాటేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వాహనాల బ్రేక్ కండిషన్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి కీలక పత్రాలను కలిగి ఉండాలని చెప్పారు. సుదీర్ఘ ప్రయాణాలు (లాంగ్ డ్రైవ్స్) చేసే సమయంలో అలసట వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయని, కనీసం ప్రతి రెండు గంటలకోసారి వాహనాన్ని నిలిపి విశ్రాంతి తీసుకోవడం శ్రేయస్కరం అని సూచించారు. ఆల్కహాల్ సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల విచక్షణ కోల్పోయి ఘోర ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. వేగం ఎప్పుడూ ప్రాణాంతకమేనని గ్రహించాలని పేర్కొన్నారు. "మీ ఇంట్లో మీపై ఆధారపడి తల్లిదండ్రులు, పిల్లలు ఉంటారు. మీ అజాగ్రత్త వారి భవిష్యత్తును అంధకారం చేస్తుంది. జీవితం చాలా విలువైనది, దానిని రోడ్డు ప్రమాదాల్లో బలి చేయకండి"అని పోలీస్ కమిషనర్ అన్నారు. భారీ వాహనాలు ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా మలుపుల వద్ద వేగాన్ని తగ్గించాలని సీపీ సూచించారు. రాత్రి వేళల్లో పాదచారులు అకస్మాత్తుగా రోడ్డు పైకి వచ్చే అవకాశం ఉన్నందున డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, పాదచారులు కూడా వాహనాల రాకపోకలను గమనించిన తర్వాతే రోడ్డు దాటాలని సూచించారు. అనంతరం కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞత చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, సీఐలు కరుణాకర్, వెంకట్, లక్ష్మీనారాయణ, ఎస్ఐలు యూనస్, స్వాతి, శేఖర్, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల సాకారం

**- సీసీ రోడ్డు , కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

వేములపల్లి ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక:



సొంతల్లు లేని పేదల కళ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వేములపల్లి మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధి దారులు సూర్యపెల్లి జ్యోతి శ్రీను నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లబ్ధిదారులనికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సిసి రోడ్డను, గ్రామాలో గ్రామ స్వరాజ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. శిక్షణ కేంద్రంలో కుట్టుమిషన్తో పాటు ఎంబ్రాయిడరీ, బొటిక్ లాంటివి కూడా నేర్పిస్తారని. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేద కుటుంబానికి సొంతింటి కల సహకారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దేశ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఉపసర్పంచి వినోద్, వార్డ్ మెంబర్లు, గ్రామ సెక్రెటరీ స్వరాజ్యం, మండల నాయకులు,గ్రామనాయకులు,మండల యూత్ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గుంజేయుడు ముసలమ్మ దేవస్థానంలో ప్రారంభోత్సవాలు






**- ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా,కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని గుంజేడు ముసల మ్మ దేవాలయం వద్ద, అటవీ శాఖ ఆధ్వర్యంలో కోటి రూపాయలు వ్యయంతో భక్తుల కోసం నిర్మించిన, 5వసతి గృహాలు, (కాటేజీలు). 10 షాపింగ్ కాంప్లెక్స్‌లు, అదేవిధంగా వాటర్ ప్లాంట్ లను ప్రారంభించిన, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క. తదానంతరం గుంజేడు ముసలమ్మ దేవాలయం అభివృద్ధి ఉత్సవ కమిటీ, 14 మంది సభ్యులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేకంగా సన్మానించారు.

# జిల్లాలో 195 అబాండెడ్ (వదిలివేయబడిన) వాహనాల బహిరంగ వేలం జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర

**- కామారెడ్డిజిల్లాలో 195 అబాండెడ్ (వదిలివేయబడిన) వాహనాల బహిరంగ వేలం**
**- క్లెయిమ్ చేసుకోవడానికి 6 నెలల గడువు ఇస్తున్నట్లుజిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర గురువారం తెలిపారు**

కామారెడ్డి, ఫిబ్రవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో స్వాధీనం చేసుకున్న, యజమానులు లేని 195 వాహనాలను త్వరలో బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.డిస్ట్రిక్ట్ పోలీస్ యాక్ట్1861, సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాలను వేలం వేయడానికి పోలీస్ శాఖ సిద్ధమవుతోంది.యజమానులకు చివరి అవకాశం: ఈ వాహనాలపై హక్కు కలిగిన వారు ఈ నోటిఫికేషన్ వెలువడిన గురువారం నుండి 6 నెలల లోపు సరైన పత్రాలతో తమ వాహనాలను క్లెయిమ్ చేసుకోవాలి.జిల్లా పోలీస్ కార్యాలయంలోని కార్యాలయంలో వాహన పత్రాలను చూపించి స్వాధీనం చేసుకోవచ్చు.నిర్ణీత 6నెలల గడువు తర్వాత ఎలాంటి క్లెయిమ్‌లు అంగీకరించబడవు. ఆ వాహనాలను ప్రభుత్వ ఆస్తిగా పరిగణించి వేలం వేయడం జరుగుతుంది. వాహనాల జాబితా మరియు ఇతర వివరాల కోసం ఈ క్రింది అధికారులను లేదా సోషల్ మీడియా వేదికలను సంప్రదించగలరు: రిజర్వు ఇన్స్పెక్టర్ ఏ. నవీన్, ఫోన్ నంబర్లు: 8712686111, 8712525970, జిల్లాలోని వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,జాబితాలో తమ వాహనం ఉందో లేదో సరిచూసుకోవాలని పోలీస్ శాఖ కోరుతోంది.

## "ఉత్సాహంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ"

**- విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు తేవాలి**



సదాశివనగర్, ఫిబ్రవరి26(తెలంగాణ పత్రిక):

ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కామారెడ్డి జిల్లా విద్య అధికారి రాజు అన్నారు.సదాశివనగర్ మండలంలోని పద్మాజీవాడి గ్రామ స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విద్య అధికారి రాజు హాజరయ్యారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి కేవలం ఎంపీసీ,బైపిసి గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా చదువుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంటుందని సూచించారు.రాబోయే కాలంలో ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని,పదవ తరగతి ఫలితాల్లో మంచి జీపీఏ సాధించాలని గ్రామానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్, సీఐ సంతోష్ కుమార్,ఎస్సైలు పుష్పరాజ్,ఆంజనేయులు, మండల విద్యాధి కారి యోసెఫ్, స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ భద్రప్ప, పాఠశాల యాజ మాన్యం గోపాల్ రెడ్డి,ప్రకాశ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అనీమియా బాధితుడికి సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత

**- రక్తదానానికి యువత ముందుకు రావడం అభినందనీయం**

కామారెడ్డి, ఫిబ్రవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో ఎల్లారెడ్డి కి చెందిన వృద్ధుడు ప్రభులు (80) కి అనీమియా వ్యాధితో బాధపడుతున్నందుకు వారికి కావాల్సిన రక్తాన్ని ఐవిఎఫ్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్ గుప్త సహకారంతో పట్టణానికి చెందిన చీటి నిఖిల్ రావ్,మహిత్ గౌడ్ లు మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.రక్తదానంతో యువతకు ఆదర్శంగా నిలిచిన రక్తదాతలు నిఖిల్ రావ్,మహిత్ గౌడ్ లకు అభినందనలు తెలియజేశారు.

## కోతి రాంపూర్ అంగన్వాడీ కేంద్రాల చైర్ పర్సన్ ఎన్నిక



కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి26(తెలంగాణ పత్రిక )

కరీంనగర్ నగర పాలక సంస్థ కోతి రాంపూర్ పరిధిలోగల అంగన్వాడి కేంద్రాల చైర్ పర్సన్ లుగా కార్పొరేటర్ మాసం గణేష్, పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్యలను ఎన్నుకున్నారు. అంగన్వాడీల బలోపేతం, పర్యవేక్షణ కోసం స్థానిక కార్పోరేటర్ల ఆధ్వర్యంలో నూతన కమిటీని గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. 39 డివిజన్ మాసం గణేష్ 9వ డివిజన్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య ఈ కమిటీకి చైర్పర్సన్‌గా వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో ఏఎన్ఎం గర్భిణీ పిల్లల తల్లులు కిషోర్ బాలికలు సైన్స్ టీచర్ వివో ప్రతినిధి కమిటీ సభ్యులుగా , అంగన్వాడీ కార్యకర్త కన్వీనర్ గా కొనసాగనున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనం ,ప్రీస్కూల్ పిల్లల ప్రీ స్కూల్ పిల్లల అవసరాల నిమిత్తం వారికి తగిన సహాయం చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. కోతిరాంపూర్ ,పోచమ్మ వాడ అంగన్వాడి అంగన్వాడీ టీచర్లు కే స్వరూప కే శ్యామల పీ సరిత తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో గంజాయి విక్రయం భగ్నం

**- ఇద్దరు అరెస్ట్ 2.5 కిలోల గంజాయి స్వాధీనం**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 26 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిహెచ్ఎంసీ తెల్లాపూర్ పరిధి లోని అంబేద్కర్ కాలనీ హనుమాన్ ఆలయం వద్ద గంజాయి విక్రయం జరుగు తుందనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న TS 09 GD 0572 నంబర్ గల కారును సీజ్ చేశారు. అరెస్టు చేసిన నిందితులు మొహమ్మద్ ఖాన్ (33), మొహమ్మద్ ఓవైజ్ (23)గా గుర్తించారు. మొహమ్మద్ ఖాన్ మేకల వ్యాపారం చేస్తుండగా, మొహమ్మద్ ఓవైజ్ పాన్ షాపులో పని చేస్తున్నాడు. ఇద్దరూ అంబేద్కర్ నగర్, తెల్లాపూర్ నివాసితులేనని పోలీసులు తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి నిందితులను న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## అక్రమంగా మత్తు పదార్థాలు తరలిస్తే చర్యలు తప్పవు

– ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ




కామారెడ్డి ,ఫిబ్రవరి 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అక్రమంగా మత్తు పదార్థాలు తరలించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని కామారెడ్డి జిల్లా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ స్పష్టం చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు గురువారం బోల్లక్‌పల్లి సమీపంలో టీవీఎస్ మోపెడ్‌పై మూడు క్యాన్ల అక్రమ కల్లును తరలిస్తున్న వాజిద్‌నగర్‌కు చెందిన సుంకరి సాయిగౌడ్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే డోంగ్లి గ్రామంలో అంబాలాల్ అర్జున్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడనే సమాచారంతో అతని నివాసం పై దాడి చేసి సుమారు 150 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది నగేష్, పీసీలు పరుశురాం, నవీన్ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు. అక్రమ మత్తు పదార్థాల పై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని సీఐ హెచ్చరించారు.

## ఇబ్రహీంపట్నం తహసీల్దారు పై చర్యలు తీసుకోవాలి

– ఆర్డీవో,కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన తెలంగాణ భూముల పరిరక్షణ సమితి

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక ):




నిబంధనలకు విరుద్ధంగా గుంటలలో రిజిస్ట్రేషన్లు చేస్తున్న ఇబ్రహీంపట్నం తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫార్మ్ ల్యాండ్లకు రిజిస్ట్రేషన్లు చేయవొదని స్టాంపులు,రిజిస్ట్రేషను శాఖ ఆదేశాలు ఉన్న లెక్క చేయకుండా రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం, నెర్రపల్లి రెవెన్యూ పట్టా భూమి 96,97,99, 100,102, 103,104, 105, 106,207,114,115,117,118,119,120,121లలోని బంధనలకు విరు ద్ధంగా ఎలాంటి పర్యవేక్షణ లేకుండా గుంటలలో రిజిస్ట్రేషన్లు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న రెవెన్యూ అధికారులు,ఫామ్ లాండ్ పేరుతో అమాయకప్రజలను మోసం చేస్తున్న వెంచర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## ఎస్బిఐ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి సిఐటియు

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 26

ఎస్బిఐ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగుతున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు కోరారు. గురువారం స్థానిక ఎస్బిఐ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కు కరపత్రాలు ద్వారా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఎస్బిఐ లో అనేక సంవత్సరాలుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న ప్రభుత్వం పర్మినెంట్ చేయలేదని అవుట్సోర్సింగ్ పేరుతో కనీస వేతనాలు అమలు చేయడం లేదని అవుట్సోర్సింగ్ ఏజెన్సీలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్న అని ఫలితంగా ప్రభుత్వం ప్రకటించిన వేతనాల కంటే 2000 రూపాయల వరకు తక్కువగా ఏజెన్సీలు ఇస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని అన్నారు. చాలీసాలని జీతాలతో కుటుంబాలను వెల్లదీస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను బదిలీల పేరుతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకులో చేసిన విధంగానే వీరిని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ

ముధోల్:26ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)



ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ముధోల్ మండలం లోని విట్టోలి తాండ సమీపంలో గురువారం రాత్రి ముధోల్ నుండి బ్రహ్మన్ గావ్ వెళ్తున్న రమేష్, కౌటా నుండి కార్బలా గ్రామానికి వెళ్తున్న పీరాజీలు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురెదురుగా ఒకరినొకరు ఢీ కొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 సంప్రదించగా ఈఎంటి బీమ్ రావు, పైలెట్ నవీన్ లు భైంసా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నూతన కలెక్టర్‌గా అంకిత్ పదవీ బాధ్యతలు స్వీకరణ





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 26

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్, ఐఏఎస్ గురువారం సాయంత్రం 06:19 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను నూతన కలెక్టర్‌కు పరిచయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, ప్రజాహితం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌కు భద్రాచలం పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది. జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్‌ను ఇల్లందు క్రాస్ రోడ్‌లో గల సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద కొత్తగూడెం ఆర్డీవో మధు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఐడీఓసి కార్యాలయానికి చేరుకుని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ఈ సమావేశంలో యాంత్రికంగా కాదు ఒక భావోద్వేగ బంధంతో పాల్గొన్నాను





- ముఖ్యమంత్రిగా కాకుండా పెద్దన్నలా కలిశానన్న రేవంత్
- నియామకాలను అడ్డుకునేందుకు జరిగిన కుట్రలను ఛేదించామని వెల్లడి
- పేదలకు సేవ చేయాలని యువ అధికారులకు సూచన
- ప్రభుత్వ ఉద్యోగులపై ఉన్న నానుడిని చెరిపేయాలని పిలుపు

ఫిబ్రవరి 26(తెలంగాణ ప్రతిక):

తెలంగాణ రాష్ట్ర తొలి గ్రూప్-1, గ్రూప్-2 అధికారులుగా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న యువ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సమావేశానికి తాను ముఖ్యమంత్రిగా కాకుండా, ఆ యువ అధికారులకు ఒక పెద్దన్నగా వచ్చానని, యాంత్రికంగా కాకుండా పూర్తి భావోద్వేగ బంధంతో మాట్లాడానని ఆయన తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్న యువ సోదర, సోదరీమణులను కలవడం గొప్ప అనుభూతి నిచ్చిందని పేర్కొన్నారు. ఈ నియామకాలకు సంబంధించి జరిగిన న్యాయపోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. కొందరు దుష్టశక్తులు ఈ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేందుకు న్యాయవ్యవస్థ ద్వారా ప్రయత్నించాయని ఆరోపించారు. వారి టాలెంట్‌ను తక్కువ చేస్తూ, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలు చేశారని విమర్శించారు. అయితే ప్రజా ప్రభుత్వం గట్టిగా నిలబడి, అదే న్యాయపోరాటంతో ఆ కుట్రలను ఛేదించిందని, అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు నింపడం తనకు పూర్తి సంతృప్తినిచ్చిందని వివరించారు. ఈ విజయం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. అత్యంత పేదరికం నేపథ్యం నుంచి, తల్లిదండ్రుల చెమట చుక్కల స్ఫూర్తితో ఈ యువత ఉన్నత స్థాయికి ఎదగడం అద్వితీయమైన అనుభూతినిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సొంత గడ్డకు సేవ చేసేందుకు వారు సిద్ధమవడం ఎంతో గర్వకారణమని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులపై సమాజంలో ఉన్న 'గరం, నరం, బేషరం' అనే నానుడిని ఈ యువ అధికారులు తమ పనితీరుతో తప్పు అని నిరూపించాలని ఆకాంక్షించారు. ఉద్యోగంలో చేరిన రోజున ఏ అంకితభావంతో ఉంటారో, ఉద్యోగ విరమణ చేసే రోజు వరకు అదే స్ఫూర్తితో పేదలకు సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులుగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు.

## భవిత సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 26 ఫిబ్రవరి 2026

మండల పరిధిలోని నాగసానీపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణ సమీపం నందు భవిత సెంటర్ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సుజాత రాజశేఖర్ శంకుస్థాపన చేశారు. ఈ భవిత భవన నిర్మాణానికి 8 లక్షల రూపాయలు మంజురయ్యాయని సర్పంచు పేర్కొన్నారు. భవన నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని సూచించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తోడ్పడతామని, గ్రామ అభివృద్ధికి ప్రజలు కూడా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్,ఉప సర్పంచ్ భరత్ కుమార్, వార్డు మెంబర్ రాముడు, తిరుపతయ్య, కురుమయ్య, శేఖర్, వీరబ్రహ్మం, హరీష్, భాస్కర్, కిషోర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సుని ఢీకొన్న ద్విచక్ర వాహనం యువకుడు మృతి



రాయికల్ ఫిబ్రవరి 26(తెలంగాణ ప్రతిక):

రాయికల్ మండలం మండలం రామాజీపేట వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. మల్లాపూర్ మండలం గుండంపెల్లికి చెందిన పుల్లూరి మధు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న కృష్ణవేణి ప్రైవేట్ పాఠశాల బస్సు ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మధు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ఎస్ఐ సుధీర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.